

# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 45 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 13-02-2026 | పేజీలు :12 | వెల :03/-


-టి20 ప్రపంచ కప్‌లో సూపర్ 2 రెండో సూపర్ ఓవర్‌లో నెగ్గిన దక్షిణాఫ్రికా

-చెమటలు పట్టించిన ఆఫ్ఘనిస్తాన్



# తెలంగాణలో నేనే రాజు నేనే మంత్రి- సీఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు)**

తెలంగాణలో తానే రాజు తానే మంత్రినని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాను ఎవరితోనూ పోల్చుకోనని.. తనకు ఎవరూ పోటీ కారన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం నాడు సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా 2029లో జమిలి ఎన్నికలు రానున్నాయని ఆయన జోస్యం చెప్పారు. పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని పునరుద్ఘాటించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వడంపై తన మద్దతు ఉంటుందన స్పష్టం చేశారు. త్వరలోనే హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ జరుగుతోందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎంత నష్టం జరిగిందో.. అంచనా కోసం కమిటీకి బాధ్యతలు అప్పగించామని పేర్కొన్నారు. కమిటీ నివేదిక అందిన తర్వాతే కాళేశ్వరంపై ఆలోచిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రాన్ని కోరామన్నారు రేవంత్ రెడ్డి. కానీ ఈ అంశాన్ని కేంద్రం పెండింగ్‌లో పెట్టిందని తెలిపారు.

# దే చివరి ఛాన్స్! విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టు వార్నింగ్



**ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**

పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యా కేసు విషయంలో బాంబే హైకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మాల్యా భారత్‌కు తిరిగి వచ్చే వరకూ ఆయన పిటిషన్‌ను విచారణకు స్వీకరించేది లేదని పేర్కొంది. మాల్యాను పరారీలో ఉన్న ఆర్థికనేరస్థుడిగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ ఆయన తరపు న్యాయవాదులు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ శ్రీచంద్ర శేఖర్, జస్టిస్ గౌతమ్ అఖండ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు తిరిగి రావడంపై స్పష్టతనిచ్చేందుకు మాల్యాకు ఇదే చివరి అవకాశమని ధర్మాసనం పేర్కొంది. మాల్యా భారత్‌కు రానంటే ఈ పిటిషన్‌ను స్వీకరించలేమని తేల్చి చెప్పింది. నగదు అక్రమ రవాణా, లోన్‌లు చెల్లించకపోవడం తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయ్ మాల్యా 2016 నుంచి బ్రిటన్‌లో ఉంటున్న విషయం తెలిసిందే. ఆయనపై ఇప్పటికే పీఎమ్ఎల్ఏ చట్టం కింద కేసు నమోదైంది. ఈ విషయమై విచారణ చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం 2019లో మాల్యాను పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించింది. ఇక మాల్యాను భారత్‌కు రప్పించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేపట్టిన చర్యలు కీలక దశకు చేరుకున్నాయి.

# మహాశివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

**సిరిసిల్ల, ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు)**

వేములవాడ మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి.. విజయవంతం చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్‌పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈనెల 14,15,16 తేదీల్లో మహాశివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయా ల సముదాయంనుంచి గురువారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వేములవాడలో భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్‌లు సిద్ధంచేయాలని ఆర్టీసీ అధి కారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈవో, వేముల వాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూలైన్లు ఇతర చోట్ల మూడు షిప్టుల్లో సిబ్బంది ఉండే లా చూడాలని ఆదేశించారు.

# వేములవాడ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

**వేములవాడ, ఫిబ్రవరి 12**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రత్యేకంగా కృషి చేశా రని, మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రభుత్వవిప్ ఆది శ్రీని వాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో కాం గ్రెస్ ముఖ్యనాయకులు, మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేస్తూ ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించండంలో సఫలమయ్యామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. రాను న్నరోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపుని చ్చారు.



# కొవిడ్ కంటే ఏఐ భయంకరమైనది



**ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**

నేడు శాస్త్ర సాంకేతిక రంగంలో ఏఐ లేకుండా దాదాపు ఏ పనీ జరగడం లేదు. ఈ పరిణామం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నదని ఓ స్టార్టప్ సీఈవో హెచ్చరిస్తున్నారు. ఇది 'కొవిడ్ కంటే అతి భయంకరమైనది' అని వ్యాఖ్యానించారు. కొవిడ్ కంటే ఏఐ భయంకరమైనది. ఏఐ తాజా మాడల్స్‌పై ఓ స్టార్టప్ సీఈవో హెచ్చరిక. నేడు శాస్త్ర సాంకేతిక రంగంలో ఏఐ లేకుండా దాదాపు ఏ పనీ జరగడం లేదు. ఈ పరిణామం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నదని ఓ స్టార్టప్ సీఈవో హెచ్చరిస్తున్నారు. ఇది 'కొవిడ్ కంటే అతి భయంకరమైనది' అని వ్యాఖ్యానించారు. హైప్‌రైట్ స్టార్టప్ కంపెనీ సీఈవో మ్యాట్ షూమర్ 'ఏదో భారీగా జరుగబోతున్నది' శీర్షికన ఎక్స్‌లో ఏఐ ప్రమాదాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. మరికొద్ది సంవత్సరాల్లో క్షేత్రస్థాయిలో నియామకాలు జరిగే వైట్ కాలర్ ఉద్యోగాలను ఏఐ 50 శాతం వరకు నిర్మూలిస్తుందని అంచనా వేశారు. ఏఐలో వస్తున్న తాజా మాడల్స్ ఈ సంవత్సరాంతంలోగా ఈ పరిణామం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నదని ఓ స్టార్టప్ సీఈవో హెచ్చరిస్తున్నారు. భారీ మార్పులను తెచ్చే సామర్థ్యంగలవని హెచ్చరించారు. నిజానికి ఏఐ తనను తాను నిర్మించుకుంటున్నదని, అది మరింత తెలివిగలదిగా మారుతున్నదని హెచ్చరించారు.

# శాసనసభకు వెళ్లం-మండలిలో గొంతు వినిపిస్తాం

●వైసిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో జగన్



**ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**

శాసనసభలో వైసిపి గొంతు వినిపించకూడదని ప్రభుత్వం కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శాసనసభ, మండలి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీకి వెళ్లకూడదని నిర్ణయించినట్లు చెప్పారు. అదే సమయంలో మండలిలో గొంతు వినిపిస్తామని అన్నారు. వైసిపి గొంతు నొక్కేందుకే అసెంబ్లీలో ప్రతిపక్షహోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారని అన్నారు.ప్రతిపక్ష హోదా ఇస్తే శాసనసభాపక్షనేతగా సమాన సమయం ఇవ్వాల్సి ఉంటుందని అది ఇష్టంలేకే గుర్తింపు ఇవ్వడం లేదన్నారు.

# గూగుల్ డేటా సెంటర్‌పై రాష్ట్రాన్ని తప్పుదారి పట్టించిన ప్రభుత్వం

●సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కమిటీ

**అమరావతి బ్యూరో (పల్లె వెలుగు):**

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ విషయంపై రాష్ట్రాన్ని ప్రభుత్వం తప్పుదారి పట్టించిందని సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. విశాఖలో గూగుల్ గిగావాట్ సామర్థ్యంతో అతిపెద్ద డేటా సెంటర్‌ను నిర్మించడానికి ఒప్పందం చేసుకున్నట్లు దీనివల్ల రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడి 1.80 లక్ష లమందికి ఉపాధి, ఉద్యోగాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం యువతను నిమ్మించి మోసం చేసిందని తెలిపారు. ఈ డేటా సెంటర్ నిర్మాణ, నిర్వహణ బాధ్యతంగా అదానీ పైగా గూగుల్‌కి ఇచ్చే 22 వేల కోట్ల రాయితీలను తన కంపెనీలకే బదలాయించాలని అదానీ కోరడంతోపాటు మరికొన్ని షరతులు విధించినట్లు వార్తలొచ్చాయని పేర్కొన్నారు. విశాఖలో విలువైన వందల ఎకరాల భూములను డేటా సెంటర్ పేరుతో అదానీకి కట్టబెట్టడానికి ఈ నాటకమంతా ఆడినట్లు స్పష్టమవుతోందని తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం జగన్ ప్రభుత్వ హయాంలో 300 ఎకరాలు రుషికొండ నెంబరు త్రీ చుట్టూ తీసుకుని కంచెవేసి ఇంతవరకు డేటా సెంటర్‌కు పునాది కూడా వేయలేదని తెలిపారు.

# తీవ్ర ఊగిసలాటల్లో సూచీలు




**ముంబై, ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు)**

స్టాక్ మార్కెట్ల వరుస లాభాలకు తెరపడింది. ప్రభుత్వరంగ బ్యాంకులు, వాహన రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో సూచీ లు నష్టపోయాయి. 84,487 నుంచి 84,0 487 పాయింట్ల శ్రేణిలో కదలాడిని 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 40 పాయింట్లు నష్టపోయింది. దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస లాభాలకు తెరపడింది. ప్రభుత్వరంగ బ్యాంకులు, వాహన రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో సూచీలు నష్టపోయాయి. 84,487 నుంచి 84,0 487 పాయింట్ల శ్రేణిలో కదలాడిని 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 40 పాయింట్లు నష్టపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 84,233. 64 వద్ద ముగిసింది.(నిఫ్టీ మాత్రం 18.70 పాయింట్లు లాభపడి 25,953. 85 పాయింట్ల వద్ద స్థిరపడింది. 30 షేర్ల ఇండెక్స్ సూచీల్లో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్ షేర్లు నష్టపోయాయి.

# వీరోచితంగా పోరాడిన గులాబీ శ్రేణులు

**ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**

అధికార పక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ప్రలోభాలకు గురిచేసినా వీరోచితంగా పోరాడిన బీఆర్ఎస్ శ్రేణులకు అందోళ్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. మున్సిపాలిటీకి జరిగిన అన్యాయాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు ఓటర్లకు వివరించారని, మంత్రి బెదిరింపులకు బెదరకుండా అహర్నిశలు శ్రమించారని కొనియాడారు.

పల్లె వెలుగు

శుక్రవారం 13-02-2026

## నాలుగు లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన కార్మిక సంఘాలు

**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-**

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నందు దేశవ్యాప్తంగా ఈరోజు జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెను స్థానిక కొలిమిగుండ్ల మూడు రోడ్ల కూడలి క్రాసింగ్ వద్ద చేయడం జరిగినది. వివరాల్లోకి వెళితే కొలిమిగుండ్ల మండల ఇన్చార్జ్ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుల సంజీవులు ఆధ్వర్యంలో ఈరోజు చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమంలో భాగంగా కొలిమిగుండ్ల మండలంలో ఉన్నటువంటి అన్ని ప్రజా సంఘాలు ఏ ఐ టి యు సి, యుటిఎఫ్, రైతు సంఘం, ఆటో యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, మహిళా సమైక్య సంఘం, అన్ని ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపి కలిశాయి. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సంజీవులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్ చట్టాలను ఖండిస్తూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చడం తగదని కొత్తగా మార్చినటువంటి జిరాంజీ పథకాన్ని వెనక్కి తీసుకుని మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు పరచాలని తెలిపారు. ఈ నాలుగు లేబర్ కోర్టులో రావడం వల్ల కార్మికుల హక్కులను గంగలోకి తొక్కడమేనని అటువంటి కార్మిక చట్టాలు కార్మికులకు అవసరం లేదని వాటిని వెంటనే ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకోవాలని ఖండిస్తూ, అదేవిధంగా ఆటో కార్మికులకు సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేసి వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది అంటూ ఆయన తెలిపారు, ఏఐటీయూసీ యూనియన్ మండల అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన ఈ చట్టాలు ప్రభుత్వాలు వెంటనే వెనక్కి తీసుకోవాలి అంతేకాక భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలి, అంగన్వాడి, ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శి సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులకు తెచ్చినటువంటి నల్ల చట్టాలను ఖండిస్తూ వాటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా వాటిని విరమించుకోవాలి లేకపోతే వాటిని విరమించేంతవరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం తదనంతరం స్థానిక తహసిల్దార్ ఆఫీస్ కార్యాలయం నందు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అయినటువంటి ఆర్ఐ రంజిత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అవుకు సిపిఐ పార్టీ కార్యదర్శి నాగాంజనేయులు, ప్రజా సంఘం నాయకుడు నాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లయ్య , రైతు సంఘం సభ్యులు వినయ్, రమణయ్య, మహిళా సమైక్య సంఘం రాధిక, అంజలి,ఆటో యూనియన్ అధ్యక్షులు చంటి ఉపాధ్యక్షులు శ్రీరంగా ఆటో యూనియన్ కార్యదర్శి కంబగిరి స్వామి సహాయ కార్యదర్శి నాగరాజు, ఆచారి, భూపాల్, నారాయణ, భవన నిర్మాణ కార్మిక సభ్యులు జీవయ్య, కంబగిరి స్వామి, మిడ్ డేమిల్స్ సభ్యులు రాధమ్మ, ఎస్ టి యు మండల అధ్యక్షుడు సుంకన్న, డ్రైవర్ యూనియన్ సభ్యులు శేఖర్ మొదలగు కార్మిక, కర్షక, ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొనని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## లేబర్ కోడ్ రద్దుకై సిఐటియు డిమాండ్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 12:**



దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని బండి ఆత్మకూరు మండలంలో గురువారం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. నాలుగు లేబర్ కోట్స్ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని జి.రాంజీ చట్టాన్ని రద్దుచేసి 2005 మాత్మ గాంధీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కౌలు రైతులకు అన్ని రకాల పంటలకు మద్దతు ధర వచ్చే విధంగా పార్లమెంటులో చట్టం తీసుకొని రావాలని విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించరాదని అమెరికాతో వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని దేశం కోసం ప్రజల ప్రయోజనాల కోసం సిఐటియు దేశవ్యాప్త సమ్మె నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సమ్మెలో సిఐటియు జిల్లా నాయకుడు రత్నమయ్య సిఐటియు మండల నాయకుడు రాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ మండల నాయకుడు రామచంద్రుడు అంగన్వాడి యూనియన్ నాయకురాలు వెంకటరమణమ్మ, శ్యామలమ్మ,ఆశా యూనియన్ నాయకులు సుశీలమ్మ,భాగ్యమ్మ, సువర్ణమ్మ,సంఘం నాయకుడు స్రవంతి సుబ్బరాయుడు, శిరోమణి స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు ఖాదరయ్య, శీను ,ఆటో యూనియన్ నాయకుడు ఏసన్న, రాజు రైతు సంఘం నాయకుడు లింగన్న, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ నాయకుడు నాగరాజు ఆధ్వర్యంలో బండి ఆత్మకూరు బస్టాండ్ నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడీలు ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు స్వచ్ఛభారత్ కార్మికులు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

**మాట్లాడుతున్న జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ అప్పలస్వామి**

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**



ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో పోస్టల్ అధికారులు ఫిబ్రవరి, మార్చి నెలల లక్ష్యాలను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా సూపరింటెండెంట్ అప్పలస్వామి ఆదేశించారు. గురువారం ఆళ్లగడ్డ పోస్టల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేసి అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇటీవల మైరోల్ మాడల్ అనే అంశంపై వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనప రిచిన విశ్వశాంతి, పేరాయిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మెమెంటో ఇచ్చి అభినందించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల-నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

**పేద విద్యార్థుల పక్షపాతి మంత్రి నారా లోకేష్: గౌరు వెంకట రెడ్డి**

**పాణ్యంలో ఘనంగా కృతజ్ఞత సభ.. భారీ ఎత్తున పాల్గొన్న విద్యార్థులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**









రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా రూ. 1,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయానికి కృతజ్ఞతగా, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌరు వెంకట రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పాణ్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన ర్యాలీ టీడీపీ మరియు విద్యార్థి సంఘం జేఏసీ నాయకులు శ్రీరాములు సమన్వయంతో, మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అమ్మ హాస్పిటల్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం సర్కిల్ వద్ద మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి గౌరు వెంకట రెడ్డి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మాట నిలబెట్టుకున్న యువనేత ఈ సందర్భంగా గౌరు వెంకట రెడ్డి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఫీజులు అందక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను నారా లోకేష్ పాదయాత్రలో స్వయంగా చూశారు. యువగళం వేదికగా ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, నేడు నిధులు విడుదల చేయడం ఆయన విద్యా నిబద్ధతకు నిదర్శనం. పేద విద్యార్థులు చదువు ఆపే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది," అని కొనియాడారు. "చెప్పింది చేస్తాం.. చేసి చూపిస్తాం" అనడానికి ఈ నిధుల విడుదలే నిదర్శనం. యువతకు, విద్యార్థులకు నారా లోకేష్ వారిపై ఉన్న నమ్మకం నేడు మరింత బలపడింది. గౌరు వెంకట రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, జనార్దన్ ఆచారి, ఫిరోజ్, కాసాని మహేష్ గౌడ్, జవ్వాజి గంగాధర్ గౌడ్, రాఘవేంద్ర రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, మారెన్న, రామకృష్ణ మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్)**







విలేఖరి మహేష్ :- కోవెలకుంట్ల,సంజామల మండలం రెండోచోట్ల కలిపి ఏఐటియుసి,రైతు సంఘం ఆధ్వర్యంలో లేబర్ కోడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగినది. వివరాల్లోకి వెళితే సంజామల మండలం రైతు సంఘం కన్వీనర్ అబ్రహం మాట్లాడుతూ గతంలో ఉన్న 44 లేబర్ కార్మిక చట్టాలను తొలగించి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం కార్మికుల హక్కులకు భంగం వాటిల్లడమేనని ఆయన పేర్కొన్నారు, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని, ఆటో యూనియన్ కార్మికులకు కూడా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేదవతి కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చినటువంటి నాలుగు లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అంతేకాకుండా ఆశా వర్కర్లను, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, రామాంజనమ్మ పద్మావతి కుమారి శాంత అనసూయ మరియమ్మ మహేశ్వరి సుశీలమ్మ మేరమ్మ ఓలమ్మ రామసుబ్బమ్మ రామేశ్వరమ్మ రాజమ్మ నాగమ్మ సరళ ఓబులమ్మ లక్ష్మీదేవి మొదలగు కార్మిక సంఘం నాయకులు పాల్గొనడం జరిగినది.

# సమ్మెకు ఏపీయూడబ్ల్యూజే మద్దతు

**కర్నూలు ప్రతినిధి. ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**









కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేస్తూ.. కొత్తగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే)మద్దతు పలికింది. గురువారం జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొనడంతో పాటు కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో కూడా నేతలు పాల్గొనడం జరిగింది. కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ల వల్ల జర్నలిస్ట ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా మాజీతీయా వేజ్ బోర్డు అమలు అటకెక్కే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఉద్యోగ భద్రత గాల్లో దీపంగా మరే అవకాశం ఉందన్నారు. అలాగే జర్నలిస్టు యూనియన్ స్వరం కూడా మూగబోయే ప్రమాదం ఉందన్నారు. మొత్తం మీద జర్నలిస్టుల హక్కులు కాలరాసే విధంగా నాలుగు కోడ్లు ఉన్నాయన్నారు. కనుక కేంద్ర వెంటనే స్పందించి నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెకు మద్దతు పలికిన వారిలో యూనియన్ నాయకులు శివ, హరి కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల నుండి 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు

**కేసముద్రం, ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**

బుధవారం నిర్వహించిన 2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల లెక్కింపు శాంతియుతంగా, న్యాయపరంగా జరుగుటకు కేసముద్రం మండల తహశీల్దార్ చే కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో లెక్కింపు ముగిసే వరకు 144 సెక్షన్/163 బిఎంఎస్ఎస్ అమల్లో ఉంటుందని కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం నుండి 200 మీటర్ల లైన్ లోపల ఉన్న షాపులను ఎట్టి పరిస్థితులలో తెరవద్దని, ఇండ్లు ఉంటే కుటుంబ సభ్యులు మాత్రమే ఉండాలని, ఎవరూ బయటికి రావద్దని, బయటి రానివ్వడం, గుంపులుగా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు, వారి కార్యకర్తలు, ఏ ఇతరులను ఇంట్లో గాని షాప్ లో గాని గుమ్మిగూడనివ్వకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్ చుట్టుపక్కల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఎవరి వాహనాలను కూడా మీ ఇంటి ముందు గాని షాప్ ముందు గాని పార్క్ చేసి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరు ఈ ఆదేశాలను ఉల్లంఘించిన తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని మార్కెట్ పరిధిలోని ఇండ్లు, షాపుల వారికి పోలీసులు నోటీసులు అందజేశారు. ఈ నోటీసులని గమనించి అందరూ శాంతి పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. శాంతి భద్రతల కొరకు కేసముద్రం పోలీసు విభాగం 24 గంటలు పర్యవేక్షిస్తుందని, దీనికి ప్రజల సహకరించాలని కోరారు.



# కర్నూలులో ఇంటికన్నం దొంగల అరెస్ట్ 7 తులాల బంగారం స్వాధీనం

**-హైదరాబాద్‌కు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు**

**-సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకున్న పోలీసులు**

**-శివా సింగ్, రఘుపై తెలుగు రాష్ట్రాల్లో 40కి పైగా కేసులు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరంలో పట్టపగలు ఇంటికన్నం వేసి, అడ్డువచ్చిన వారిపై దాడి చేసి పరారైన ఇద్దరు ఘరానా దొంగలను కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుండి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు. అసలేం జరిగింది? జనవరి 29వ తేదీన సంతోష్ నగర్‌లో నివాసం ఉంటున్న ల్యాబ్ టెక్నీషియన్ మద్దిలేటి ఇంటిలోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. దొంగతనం చేసి బయటకు వస్తున్న క్రమంలో మద్దిలేటి భార్య లక్ష్మీదేవి, ఆమె కూతురు అడ్డుకోగా.. నిందితులు వారిని గట్టిగా నెట్టేసి గాయపరిచి ద్విచక్రవాహనంపై పరారయ్యారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేశారు. వేట సాగిందిలా.. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో 4-టౌన్ సీఐ విక్రమ సింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుళ్ళ మురళీధర్, లక్ష్మీనారాయణలతో కూడిన ప్రత్యేక బృందం ఏర్పాటైంది. కర్నూలు నుంచి హైదరాబాద్ షాద్ నగర్ వరకు ఉన్న వందలాది సీసీటీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, ఇతర రాష్ట్రాల పోలీసుల సమాచారంతో నిందితులు హైదరాబాద్‌కు చెందినవారిగా గుర్తించారు. పాత నేరస్తులే.. నిందితుల కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు, నేడు ఉదయం 9 గంటల ప్రాంతంలో మునగాలపాడు శివారులోని బంజారా హిల్స్ వెంచర్ వద్ద పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. టమాటార్ శివా సింగ్ (సికింద్రాబాద్): ఇతనిపై గోపాలపురం, మేడిపల్లి, ఘట్కేసర్ సహా వివిధ ప్రాంతాల్లో 28కి పైగా కేసులు ఉన్నాయి. 2021లో ఇతనిపై పీడీ యాక్ట్ కూడా నమోదైంది. బిజినమైన రఘు (మారేడ్‌పల్లి): ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 15కి పైగా దొంగతనాల కేసులు ఉన్నాయి. ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి ఈ సందర్భంగా సీఐ విక్రమ సింహ మాట్లాడుతూ.. ప్రస్తుతం మార్కెట్‌లో బంగారు ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విలువైన ఆభరణాలను, నగదును ఇళ్లలో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని కోరారు.

# కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్లు రద్దు చేయాల్సిందే

**-అమెరికాతో ఫ్రీ ట్రెండ్ అగ్రిమెంట్ రద్దు చేసుకోవాలి.**







పల్లె వెలుగు బెతంచెర్ల( ఫిబ్రవరి 12 ):-

సంఘటిత అసంఘటిత కార్మికులను బానిసలుగా మార్చాలని చూస్తే పాలక ప్రభుత్వాలకు గోరి కడతాం. -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం. మధు శేఖర్ రైతు సంఘం మండల కార్యదర్శి రామ్మోహన్. సంఘటిత అసంఘటిత కార్మిక రంగాలలో పనిచేసే కార్మికులను, రైతులను బానిసలుగా మార్చే చట్టాలను అమలు చేసి కార్మిక హక్కులను కాలరాసే దుర్మార్గమైన లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే పాలక ప్రభుత్వాలకు కార్మిక సంఘాలు కలిసి గోరి కట్టడానికి సిద్ధంగా ఉన్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం మధు శేఖర్, రైతు సంఘం కార్యదర్శి రామ్మోహన్ పాలక ప్రభుత్వలను హెచ్చరించారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా బేతంచెర్ల పట్టణంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు, సహాయ కార్య దర్శి వేణుగోపాల్, ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కొత్త బస్టాండ్ ఆవరణంలో సిఐటియు సహాయ కార్యదర్శి ఎస్ కాజా బాషా, లారీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బి రామాంజనేయులు,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఏ మద్దిలేటి స్వామి అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభను ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, జిల్లా నాయకులు ఆటో మద్దిలేటి, లారీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బి.రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి పి రామ్మోహన్, అంగన్వాడి మండల కార్యదర్శి ఎం కె నాగలక్ష్మి, ఆశ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి నాగేంద్రమ్మ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్ కే భాష మాట్లాడుతూ శతాబ్ద కాలంగా బ్రిటిష్ పరిపాలనలో కార్మికులంతా ఏకమై పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం నాలుగు లేబర్ కోడ్లు గా చట్టాలను అమలు చేయడం దుర్మార్గమని వారన్నారు. అంతేకాకుండా దేశంలో వెనుకబడిన రాష్ట్రాలలో పనులు లేక అర్ధాకలతో అలమటిస్తున్న కూలీలకు ఉపాధి కల్పించాలని పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షల మంది కూలీలకు వారి వారి రాష్ట్రాలలో ఉపాధి దొరుకుతూ ఉండగా వారు ఆ పనులను చేసుకొని కుటుంబాలను పోషించుకుంటూ ఉండే విధంగా భారత రాజ్యాంగంలో చట్టాన్ని అమలు చేసుకున్నా ఉపాధి పథకాన్ని వి బి జి రామ్ జి అని పేరును అమలు చేసి భారత స్వాతంత్ర పోరాటంలో అలుపెరుగని శాంతియుత పోరాటయోధుడు మహాత్మా గాంధీని నిర్దాక్షణంగా కాల్చి పొట్టన పెట్టుకున్న గాడ్సే పేరును పెట్టడం ఎంత దుర్మార్గానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తెరలేపిందో కార్మికులు ప్రజలు మేధావులు ఆలోచించాలని వారన్నారు. రైతు సంఘం నాయకులు రామ్మోహన్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకపోగా అమెరికాతో ఫ్రీ ట్రెండ్ ఒప్పందం చేసుకోవడం దుర్మార్గమని, రైతులు వారి వారి పొలాలో ఏ పంట వేసుకోవాలి ఏ పంటను ఏ విధంగా అమ్ముకోవాలి అనే దుర్మార్గమైన ఆంక్షలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం రైతు పట్ల వ్యవసాయ కూలీల పట్ల నిరంకుశ ధోరణి తో వ్యవహరించడం సరైనది కాదని ప్రజాస్వామ్యం గల ఈ దేశంలో రైతులు పండించిన పంటలకు, కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వమే ఏర్పాటు చేసి పంటలను ప్రభుత్వమే రైతుకు న్యాయం జరిగే విధంగా కొనుగోలు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కీం వర్కర్లు అంగన్వాడీ నాగలక్ష్మి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నాగేంద్రమ్మ మాట్లాడుతూ కార్మికులు రక్తం ధారబోసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మూలం చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమని అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు స్కీం వర్కర్లకు అనగా అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్స్ మున్సిపాలిటీ కార్మికులకు ఒక్క పథకం కూడా వర్తింప చేయకుండా జీవోలు జారీ చేయడం కార్మికులను బానిసలుగా మార్చే విధానానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మిక రంగాలతో పాటు ప్రజా సంఘాలు ప్రభుత్వ ఉద్యోగులను ప్రైవేటు ఉద్యోగులను కలుపుకొని అలుపెరుగని ఉద్యమ పోరాటాలు చేస్తామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్ రహమతుల్లా, వైబి వెంకటేశ్వర్లు, సిఐటియు సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, ఎర్రమల, లక్ష్మణ్, కిరణ్, నరసింహ, రాముడు, సుబ్బరాయుడు పూసల వెంకటరమణ,అంగన్వాడి పట్టణ కార్యదర్శి ఎస్ గుల్జార్బి, ఆశా వర్కర్స్ యూనియన్ సుజాత, పుష్ప లత, రంగాపురం రాజేశ్వరి, వరాలమ్మ, మధురవాణి, శ్రీదేవి, కళావతి, రమాదేవి, అనూష, లావణ్య, సరోజ, వెంకటస్వామి, రామచంద్రుడు, ఆటోభాస్కర్, పుల్లయ్య, స్వామి నాయుడు, వెంకటేష్ నాయక్, రంగాపురం హమాలి తిమ్మయ్య, మల్లికార్జున, చక్రవర్తి, శీల న్న, సిహెచ్ మద్దిలేటి స్వామి, కృష్ణన్న, టింగు, నాగరాజు, పెద్ద నరసింహులు, వెంకటేశ్వర్లు, రషీద్, లోకేష్, మద్దిలేటి, రైతు సంఘం నాయకులు కృష్ణన్న , పుల్లెం అనిల్, మాధవ స్వామి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కురువ సంఘం





గడివేముల పల్లెవెలుగు దినపత్రిక

శివరాత్రి సందర్భంగా శ్రీశైలంలోని శ్రీ శ్రీ శ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్న దాన సత్రం కమిటీ నిర్వాహకులు అధ్యక్షులు ఎంకే రంగస్వామి, ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పర్ల శ్రీనివాసులు, సభ్యులు కేసి నాగన్న, కె నాగశస్సులు, జి శివన్న, వెంకటేశ్వర్లు, లు గురువారం నాడు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. శివరాత్రి పండగ మహోత్సవాలసందర్భంగా ఐదు రోజులు నిర్వహించే ఈ ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని పర్ల గ్రామానికి చెందిన మల్లికార్జున, నాగన్న, రాముడు ,బృందం వారు అన్నదానం కోసం ఎంతో సహకరించాలని వారు తెలిపారు. అలాగే మంత్రాలయం మండలం తుంగభద్ర గ్రామానికి చెందిన కే దేవా రెడ్డి అనే వ్యక్తి కూడా ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని వారు తెలిపారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తాదులకు శ్రీశ్రీశ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్నదాన సత్రంలో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని సత్రం కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎంకే రంగస్వామి, ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పర్ల శ్రీనివాసులు, సభ్యులు కేసి నాగన్న ,కె నాగశేషులు, జి శివన్న ,వెంకటేశ్వర్ల, తో పాటు కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాపారాయుడు, సత్రం సభ్యులు తిమ్మయ్య, హరికృష్ణ, సుబ్బయ్య,మరియు కురువ కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపాడు గ్రామంలో ముగిసిన శివ స్వాముల అన్నదాన కార్యక్రమం



గడివేముల పల్లెవెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఆ పరమేశ్వరుడి అనుగ్రహంతో మరియు గ్రామ ప్రజల, సహాయార్థుల సహకారములతో శ్రీశైలం కాలినడకన వెళ్లే భక్తులకు అన్న ప్రసాద వితరణ, ఉచిత మందుల పంపిణి కార్యక్రమం చాలా విజయవంతం నిర్వహించడం జరిగింది.ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 06 తేదీటశుక్రవారండు 2026 నుండి 12 వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం లో గత నాలుగు సంవత్సరాల కన్నా ఈ సంవత్సరం కాలినడకన వెళ్లే భక్తుల సంఖ్య ఘననీయంగా పెరిగిన కూడా మా స్థాయికి తగ్గట్టు వీలైనంతవరకు ఎవ్వరికి ఎటువంటి అశౌకర్యం కలగకుండా స్వాములకు సేవచేసాము.వారం రోజుల పాటు నిత్యం సేవాలాందించిన వారికీ గ్రామం తరుపున చిరు సన్మానం చేయటం జరిగింది. శివస్వాములు మరియు భక్తులు మా ఈ చిన్న సేవకార్యక్రమ అతిద్యాన్ని స్వీకరినించి,మా గ్రామానికి, గ్రామ ప్రజలకు మంచి జరగాలని కోరుకున్న ప్రతి ఒక్క స్వాములకు, భక్తులకు తిరుపాడు గ్రామ ప్రజలందరి తరుపున ధన్యవాదములు.

# నారాయణ పండే హై స్కూల్ ఎన్జీవోస్ కాలనీ నందు ఘనముగా స్పార్క్ ఎడ్యుకేషనల్ సైన్స్







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

నారాయణ పాండే హై స్కూల్ ఎన్జీవోస్ కాలనీ నందు ఘనముగా స్పార్క్ ఎడ్యుకేషనల్ సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. నారాయణ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ , కరెస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ వేర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ హుస్సేన్ భాష, ఆపుస్మా డిస్టిక్ ప్రెసిడెంట్ బిజ్జం సుబ్బారెడ్డి, అపుస్మా డిస్టిక్ ట్రెజరీ ఎస్ హుస్సేన్ భాష ( సాయి వాణి స్కూల్) పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అతిథి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ హుస్సేన్ భాష మాట్లాడుతూ విద్యార్థులు నిర్వహించినటువంటి ప్రాజెక్టు వర్క్ లో వీక్షించడం జరిగింది. ఈ ప్రాజెక్టు వర్క్ ప్రాజెక్ట్ విద్య వైద్యం ఆధ్యాత్మిక టెక్నాలజీ పర్యావరణ వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో రకాలైన ప్రాజెక్టులను విద్యార్థులు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు వీక్షించినటువంటి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చూసి మంత్రం ముగ్దలు అయి విద్యార్థులకు 10,000 రూపాయల బహుమతి ప్రకటించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వి యాకుబ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రకాల రంగాలకు సంబంధించినటువంటి ప్రాజెక్టులను వీక్షించి విద్యార్థుల ప్రాజెక్టులో సహకరించినటువంటి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతరం విద్యార్థి ,విద్యార్థులకు ప్రశంశా పత్రాన్ని మరియు మెడల్స్ బహుమతిగా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో వికాస్ పాఠశాల కరస్పాండెంట్ వలి, నలంద కా రెస్పాండెంట్ ఉత్తేజ్ నవభారత్ పాఠశాల మోహిన్, జివిఆర్ అభ్యుదయ స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ వలి, మరియు రవి, ఆల్ఫా పాఠశాల ఇర్ఫాన్ మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# మద్య 'ప్రాణం' మహానష్టం

**-ఏరులై పారుతున్న నాటుసారా**



వెల్దండ ఫిబ్రవరి 12 పల్లె వెలుగు దినపత్రిక:

నాగర్ కర్నూల్ జిల్లాలోని కొన్ని తండాల్లో అక్రమంగా నాటు సారా రవాణా జరుగుతుంది. మద్యం ధరలు పెరగడంతో కొన్ని గ్రామాలు, గిరిజన తండాల ప్రజలు నాటు సారా తాగుతూ.. అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు ఆయా స్థావరాలపై దాడులు విస్తృతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. వెల్దండ మండలంలోని కొన్ని గ్రామాలలో నాటు సారా తయారీ విచ్చలవిడిగా చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం బొల్లంపల్లి గ్రామంలో ఓ కుటుంబం తాగుడుకు బానిసై అందరూ చనిపోవడం జరిగింది. కొన్ని గ్రామాల్లో యువత సారా తాగడంతో 30 సంవత్సరాల లోపు వారే చనిపోవడం గానీ, అనారోగ్యానికి గురవడం జరిగిందని , సార తయారీ కేంద్రాలపై విస్తృత దాడులు చేసి.. మద్యపాన మహామారి నుండి గ్రామాలను రక్షించాలని మహిళలు, యువకులు కోరుతున్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
శుక్రవారం 13-02-2026

## రంజాన్ పవిత్ర మాసంలో ప్రార్థనల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గంట ముందస్తు వెసులుబాటు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
సీఎం చంద్రబాబుకి, మైనారిటీ మంత్రి ఫరూక్ కి, కృతజ్ఞతలు తెలిపిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 16 నుంచి మార్చి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ముస్లిల ఉద్యోగులకు ప్రార్థనల నిమిత్తం సాయంత్రం పనివేళం ముగింపుకు ఒక గంట ముందుగానే వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జార్ చేసినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. ఈ వెనులుబాటు ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ సిబ్బంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల సిబ్బంది సహా అన్ని ప్రభుత్వ ప్రైవేటు శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ వర్తిస్తుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులు మినహా, రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు తమ మతపరమైన ఆచారాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకునేలా మానవతా పరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ తెలిపారు. అలాగే మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి భావోద్వేగాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ ఈ నిర్ణయాన్ని ప్రభుత్వస్థాయిలో అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరుక్ ఈ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేశారు. అలాగే నిరంతరం కృషి చేసిన నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ మానంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మైనారిటీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ పేర్కొన్నారు.

## ఐటా ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన మరియు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల పట్టణంలోని స్థానిక ముల్లాన్‌పేటలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఏఐఐటిఏ) నంద్యాల యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థినుల కోసం "పరీక్షలపై అవగాహన మరియు కెరీర్ గైడెన్స్" కార్యక్రమం నిర్వహించబడింది. "నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య" అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమ ముఖ్యాంశాలు:పరీక్షల సన్నద్ధత: ఏ ఐ ఐ టి ఏ జిల్లా ఉపాధ్యక్షులు జె. అబ్దుల్ షుకూర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనవ్వకుండా ఎలా ప్రిపేర్ అవ్వాలి, సమయపాలన ఎలా పాటించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఉజ్వల భవిష్యత్తు జిల్లా గౌరవ సలహాదారులు సి. అబ్దుల్ అజీజ్ పదవ తరగతి మరియు ఇంటర్ తర్వాత విద్యార్థులకు ఉన్న వివిధ రకాల ఉన్నత విద్యా అవకాశాలు మరియు కెరీర్ మార్గాల గురించి వివరించారు. ఆరోగ్య సూత్రాలు: నంద్యాల యూనిట్ కన్వీనర్ ఎం. రుక్సానా తబస్సుమ్ విద్యార్థినులు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు మరియు పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ ప్రోగ్రాం కన్వీనర్ మరియు యూనిట్ ట్రెజరర్ హాఫీజ్ జమా, ఉమెన్స్ కన్వీనర్స్ సోఫియా మేడమ్, రుక్సానా మేడమ్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ,సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు బృందం విద్యార్థులకు అనునిత్యం మేము చెప్పే మాటల కన్నా ఇటువంటి సంస్థల ద్వారా ప్రత్యేక కార్యక్రమం తో చెప్పే మాటలు ఎంతో ప్రభావితం చూపుతాయని ఐటా యొక్క "విలువలతో కూడిన నాణ్యత పూరిత విద్య"మోటోను మరియు కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు చిరు బహుమతిగా పెన్నులు మరియు స్నాక్స్ ఐటా ద్వారా బహుకరించడం జరిగింది.

# మహా శివరాత్రికి ఓంకారంలో ఏర్పాట్లు







**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 12:**
మహాశివరాత్రి సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రంలో భక్తులకు వసతులు కల్పించే విషయంలో దేవస్థానం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్షేత్రం పూర్వాపరాలను పరిశీలిస్తే, ఓంకార పుణ్యక్షేత్రం మహా మహిమాన్వితమైన అతి పురాతన క్షేత్రం ఇక్కడ ఓం అన్న ప్రణవనాదం వినిపించుట వల్ల ఓంకార క్షేత్రం గా ప్రసిద్ధి చెందిందని నానుడి. ఈ క్షేత్రము మహా మహిమాన్వితమైన సిద్ధుల వల్ల తపస్సు చేసిన కారణంగా స్వామివారు స్వయంభుగా వెలసినారని, అందులకు స్వామివారు శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామి వారిని నామధేయము వచ్చినదని లోకపశస్తి. ఈ క్షేత్రము నందు వ్యాస మహర్షి తపస్సు చేసినారని నానుడి. శ్రీ ఆంజనేయ స్వామికి ఎదురుగా పంచ బుగ్గల కోనేరులో స్నాన మాచరించి ముమ్మారు భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి భూత పిశాచాది గ్రహదోషములు దైవానుగ్రహంతో తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామిని ఉమాదేవిని భక్తిశ్రద్ధలతో మనసా వాచా ప్రార్థించిన వారికి సంతానము లేని వారికి సంతానము, దరిద్రులు భాగ్యవంతులైన తార్కానములు కలవు. ఇందుకు నిదర్శముగా మంటపములో కట్టించిన వారు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ క్షేత్రము ఉష కాలమందు ప్రకృతి రమణీయతతో ఆహ్లాదకరంగా ఉంటుంది. స్వామి క్షేత్రంలో ఉన్న పుట్ట నుండి వెలుగు వచ్చి శ్రీ ఉమా సమేత సిద్దేశ్వరులకు అర్పించి పుష్కరినిలో అంతర్ధానం కావడం ఓంకార నాదం వినిపించడం 40 సంవత్సరముల క్రితం జరిగిన ఒక భక్తునికి స్వానుభవం. సిద్ధము నులు స్వామివారిని సేవిస్తారు అని చెప్పుటకు ఇది ప్రత్యక్ష నిదర్శనం. ఎంతో మహిమ కలిగిన ఈ పుణ్యక్షేత్రంలో శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని పరిసరాలను పరిశుభ్రం చేసే పనులకు పూనుకుంటున్నారు. ఆలయం పరిసరాల్లో ఉన్న కోనేరులో పూడికతీత పనులను ముమ్మరంగా చేస్తున్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా కోనేరు పరిసర ప్రాంతాలను కూడా పరిశు భ్రం చేసే విషయంలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయానికి సంబంధించిన గుడి గోపురాలకు అందంగా రంగులు వేసే పనులను చేపడుతున్నారు. శివరాత్రి సందర్భంగా నిర్వహించే ఎద్దుల పోటీలకు అవసరమయ్యే స్థలాలను బుల్డోజర్లు తెప్పించి చదును చేయుస్తున్నారు. మహిళలకు ఏర్పాటుచేసిన తాత్కాలిక మరుగుదొడ్లను పరిశుభ్రం చేయిస్తున్నారు. మండల తాసిల్దార్ పద్మావతమ్మ ఓంకార పుణ్యక్షేత్రాన్ని సందర్శించి క్షేత్రంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్, చైర్మన్ అల్లే చెన్నారెడ్డి తో పాటు దేవస్థానం మండలి సభ్యులు అర్చకులు క్షేత్రములో జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తున్నారు. పుణ్యక్షేత్రాన్ని అందంగా ముస్తాబు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

# నంద్యాల జిల్లాలో రంజాన్ ఉపవాస కాలెండర్ ఆవిష్కరణ

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా, నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి ఆధ్వర్యంలో 'రంజాన్ ఉపవాసాల టైం టేబుల్ (క్యాలెండరు)' ను ఘనంగా ఆవిష్కరించారు. పవిత్ర రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు (రోజా) పాటించే భక్తులకు సెహ్రీ మరియు ఇఫ్తార్ సమయాల పట్ల స్పష్టతనిచ్చేందుకు ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని భౌగోళిక పరిస్థితులను బట్టి ఖచ్చితమైన సెహ్రీ ముగింపు మరియు ఇఫ్తార్ ప్రారంభ సమయాలను ఇందులో పొందుపరిచారు. పవిత్రత: రంజాన్ మాసం కేవలం ఉపవాసానికే పరిమితం కాకుండా, ప్రార్థనలు, దానధర్మాలు మరియు క్రమశిక్షణతో కూడిన జీవనానికి నిదర్శనమని ఇమాములు పేర్కొన్నారు. పుణ్యఫలం: ఈ నెలలో చేసే ప్రతి మంచి పనికి అల్లాహ్ డెబ్బై రెట్లు అధిక పుణ్యఫలాన్ని






ప్రసాదిస్తారని, పేదలకు సహాయం చేస్తూ భక్తిశ్రద్ధలతో గడపాలని వారు పిలుపునిచ్చారు. "ముస్లిం సోదరులందరూ ఈ కాలెండర్ ఆధారంగా సమయపాలన పాటిస్తూ, పవిత్ర రంజాన్ మాసం యొక్క పూర్తి పుణ్యఫలాన్ని పొందాలని కోరుకుంటున్నాము."ఈ కార్యక్రమంలో జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజాద్ బాషా సిద్ధికి , హాఫిజ్ అబ్దుల్ సలాం, హాఫిజ్ ఇంతియాజ్, మౌలానా అబ్దుల్ రౌఫ్, మౌలానా అబ్దుల్ కలాం, మౌలానా అబ్దుల్లా మన్సూర్, ఖాజా హుస్సేన్, రజాక్, అబ్దుల్ రహమాన్, అబ్దుల్ మజీద్, షాకీర్ ఖాజా మరియు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదుల ద్వారా ఈ క్యాలెండర్లను భక్తులకు పంపిణీ చేయనున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ సమయపాలన టైం టేబుల్ క్యాలెండర్ పంపిణీకి చేయూతనిందిస్తున్న నంద్యాల అంజన సంస్థ అధ్యక్షులు ఎన్ ఎం డి ఖుదుస్ కు ఇమాముల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశైలం లో శివ స్వాములపై జరిగిన సంఘటన రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే

**-జిల్లా పోలీస్ అధికారుల పై చర్యలు తీసుకోవడం సమంజసం కాదు.**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు.**




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
నంద్యాల జిల్లా ఈనెల 10వ తేదీన శ్రీశైలంలో శివ స్వామి భక్తులపై జరిగిన సంఘటనకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. నంద్యాల జిల్లా పోలీసులపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించడం సరైన నిర్ణయం కాదని జరిగిన ఘటనపై సస్పెండ్ చేయాలనుకుంటే రాష్ట్రస్థాయి పోలీసులపై అలాగే ఇంటిలిజెన్స్ యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ఎన్. రంగ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది "మహాశివరాత్రి పర్వదిన పండుగను" పురస్కరించుకొని శైవ క్షేత్రాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొంటారని రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ విభాగానికి తెలిసిన విషయమే అని తెలిపారు. ముఖ్యంగా శ్రీశైలం దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తెలంగాణ అలాగే తమిళనాడు రాష్ట్రాల నుంచి శివ స్వాముల తో పాటు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ విభాగం సరైన సమాచారము తెలియజేయకపోవడం అలాగే అటవీశాఖ అధికారుల తప్పిదాల వల్ల లారి చార్జి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. అయినా నంద్యాల జిల్లా స్థాయి పోలీస్ యంత్రాంగం మరల ఎటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడడంఅభినందనీయమన్నారు. కాగా మహాశివరాత్రి వేడుకలు ఇంకా నాలుగు రోజులపాటు వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు. అందువల్ల టిడిపి జనసేన బిజెపి పార్టీలకూటమి ప్రభుత్వశీ సంఘటనకు ముందు వృద్ధులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త పడటం సంఘటనకు దారితీసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిసిన జిల్లా పోలీసులపై నెట్టడం సరైన పద్ధతి కాదనితెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శిఎస్. బాబా ఫక్రుద్దీన్, ఏఐటియుసిజిల్లా కార్యదర్శి సుంకయ్య, ఏఐటియుసి నాయకులు మురళీధర్ భూమని శ్రీనివాసులు హరినాథ్ పాల్గొన్నారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే సరిచేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఓంకార్య పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన ఏఎస్పీ జావళి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 12:**
బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రాన్ని నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ జావళి గురువారం సాయంత్రం సందర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా పుణ్యక్షేత్రంలో ఏర్పాటుచేసే వసతులను సౌకర్యాలను ఆమె పరిశీలించారు. పార్కింగ్ స్థలాలను కోనేరు పరిసర ప్రాంతాలను ఆమె పరిశీలించడం జరిగింది. భక్తులు స్వామిని దర్శించే సమయంలో ఏర్పాటు చేసే క్యూలైన్లను కూడా ఆమె పరిశీలించారు. కోనేరు ప్రాంతంలో పిల్లలు స్నానం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు అడిషనల్ ఎస్పీ జావళి సూచించినట్లుగా తెలుస్తోంది. అడిషనల్ ఎస్పీ జావలి వెంట పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ పద్మావతమ్మ,ఎస్ఐ జగన్మోహన్,వస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగ ప్రసాద్, ఆలయ చైర్మన్ అల్లె చిన్నారెడ్డి అర్చకులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం మోడీ విధానాలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

-కనీస వేతనం 26 వేల రూ!! ఇవ్వాలి
-ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత కల్పించాలి
-సమ్మె విజయవంతం
-సిఐటియు ఏఐటీయూసీ ఐఎఫ్టియు రైతు, కర్షక, ఉద్యోగ సంఘాలు




ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 12

ఆదోని పట్టణంలో కార్మిక సంఘాలు రైతు కర్షక బ్యాంకు ఉద్యోగుల, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మంగళ ఆంజనేయ స్వామి గుడి నుండి సమ్మె లో భాగంగా ఏరియా హాస్పిటల్ వరుకు ర్యాలీ నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని , ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని తదితర డిమాండ్లతో జరిగిన సమ్మె సభ లో సిఐటియు అధ్యక్షులు పిఎస్ గోపాల్, ఐ టి యు సి కార్యదర్శి ఎంకన్న ఐఎఫ్టియు నాయకులు ఎంకప్ప గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే అజయ్ బాబు ఐఎఫ్టియు జిల్లా నాయకులు నరసన్న, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాగరాజు, ఏపీ ఎన్జీవోస్ కార్యదర్శి ఉషారాణి , అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి సరోజ జానకి. ఆశ వర్కర్స్ యూనియన్ లత, వ్యవసాయ కార్మిక సంఘం కే లింగన్న, వీరు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కొత్తగా లేబర్ కోడ్స్ తీసుకురావడం వల్ల కార్మికులను బానిసలుగా మార్చే పని గంటల విధానాన్ని పెంచడానికి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు స్కీం వర్కర్లందరికి కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా చట్టం చేయాలని ప్రభుత్వరంగ సంస్థలు బ్యాంకు ఎల్ఐసి రైల్వే పోస్టల్ బిఎస్ఎన్ఎల్ తదితర సంస్థలను రక్షించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పనిభారాన్ని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అంగనవాడి ఆశ పంచాయితీ మున్సిపాలిటీ తదితరుల వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానం రద్దు చేయడం వల్ల 10 గంటల వరకు పని చేయించుకోవాలని కూటమి ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో భవన హమాలీ కార్మికులందరికీ సమగ్ర చట్టం తీసుకురావాలని వారి కుటుంబాలకు భద్రత కల్పించాలని అన్నారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక లకు ఉపాధి కల్పించి చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. కావున దేశవ్యాప్తంగా ఈరోజు సమ్మెలో కార్మికులందరికీ లేబర్ కోడ్స్ రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాని అమలు చేయాలని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు నాయకులు తిప్పన్నా వీరారెడ్డ. బి వెంకటేష్ డి.రామాంజనేయులు, జె రామాంజనేయులుఱ. కృష్ణమూర్తి హనుమంతు కే నాగరాజు అజీమ్ ఖాన్ పాండు, రాజు ఏఐటీయూసీ నాయకులుఱ భీమేష్ ఓబి నాగరాజు గోపాల్ లక్ష్మారెడ్డి ఐ ఎఫ్ టి యు నాయకులు అఖండ విద్యార్థి యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్'లను తక్షణమే రద్దు చేయాలి



-దేశవ్యాప్త బంద్‌కు మద్దతుగా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం భారీ బైక్ ర్యాలీ
-జెండా ఊపి ప్రారంభించిన సీనియర్ జర్నలిస్ట్ నేత సత్యన్న
-జర్నలిస్టుల హక్కులను కాలరాస్తే సహించబోమని హెచ్చరిక







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్ చట్టాలు కార్మిక వర్గానికి మరణశాసనాలుగా మారాయని, వాటిని తక్షణమే రద్దు చేయాలని జర్నలిస్ట్ నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త బంద్‌కు మద్దతుగా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కమిటీ పిలుపు మేరకు గురువారం కర్నూలులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ ఉధృతంగా సాగింది. హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటం: ఈ బైక్ ర్యాలీని రాయలసీమ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నేత సత్యన్న జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేబర్ కోడ్ ల ద్వారా దేశవ్యాప్త కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టుల హక్కులను సైతం ఈ చట్టాల ద్వారా హరించే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి, ఈ చట్టాలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఖజీఖీ మరియు రాయలసీమ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులపై దాడులు అమానుషం: అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసనలో ఖజీఖీ జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, నగర అధ్యక్షులు పి.నాగేంద్రుడు, వ్యవస్థాపక నాయకులు వి.విజయ్ కుమార్ తదితరులు ప్రసంగించారు. సమాజ శ్రేయస్సు కోసం వాస్తవాలను రాసే జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడం, దాడులు చేయడం, చివరికి హత్యలకు పాల్పడటం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ వివక్షపై ఆగ్రహం: జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన సొంత ఇల్లు, ఆరోగ్య బీమా, అక్రిడిటేషన్ కార్డులు, రైల్వే పాస్ రాయితీలు కల్పించడంలో ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. పాల్గొన్న ప్రతినిధులు: ఈ కార్యక్రమంలో ఖజీఖీ జిల్లా కార్యదర్శి యు. రాజశేఖర్, జిల్లా కోశాధికారి సంధ్యాప్రసాద్, గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్, నాయకులు రామకృష్ణ గౌడ్, వారణాసి ప్రసాద్, చంద్రశేఖర్, నాగరాజు, ఎన్.కె. మధు, కిషోర్ రెడ్డి, వై. వెంకటేశ్వర రెడ్డి, దామోదరం సంజీవయ్య, మల్లికార్జున, లక్ష్మన్న మరియు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు







పల్లె వెలుగు బేతంచెర్ల (ఫిబ్రవరి 12):-

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తాం. 8గంటల పని విధానాన్నే అమలు చేయాలి. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. బేతంచెర్ల, రంగాపురం లోని అన్ని బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్స్ ఆఫీసులను మూసివేయించిన ఏఐటియుసి, సీపీఐ నాయకులుభారతదేశ వ్యాప్తంగా కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, ఏఐటియుసి మండల కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సూర్యచంద్ర, మహాలక్ష్మి, సీపీఐ పట్టణ కార్యదర్శి పి.నాగరాజు ల ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం నుండి ఎస్బిఐ బ్యాంక్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ. కార్మిక హక్కులకు ప్రమాదంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, నూతన జి.రామ్.జి పథకాన్ని రద్దుచేసి పాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, అంగన్వాడి, ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్, స్టీల్, రైల్వే, పోస్టల్ సంస్థలను కాపాడాలని, దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా బేతంచెర్ల, రంగాపురం లోని అన్ని బ్యాంకులను, ప్రైవేట్ ఫైనాన్స్ ఆఫీసులను మూసివేసి సార్వత్రిక సమ్మెను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమ్మెలో ఏఐటీయూసీ, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు, మహిళా సమాఖ్య నాయకులు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, ఎర్రగుడి రాముడు, ఉదయ్, కోన రామకృష్ణ, నాగేశ్వరరావు, సోమన్న, శ్రీరాములు, నాగేష్, తిమ్మయ్య, పుష్పవతి, రామాంజనమ్మ, రమాదేవి, నాగేంద్రమ్మ, మధు, ఎల్లకృష్ణ, రవి, ఖదీర్, దేవరాజు, పెంచలయ్య, సుబ్బరాయుడు, రాముడు, శ్రీమన్నారాయణ, మరియు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య సంస్థల్లో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయండి

పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.




పల్లె వెలుగు న్యూఢిల్లీ.

కేంద్ర ప్రభుత్వం అన్ని స్వయం ప్రతిపత్తి గల వైద్య సంస్థలలో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయాలని, ఈ ధీర్ఘకాలిక సమస్యను పరిష్కరిండానికి పారదర్శక అంతర్ - సంస్థాగత బదిలీ విధానం ఏర్పాటు చేయాలని గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్‌సభలో జీరో అవర్‌లో పార్లమెంట్ దృష్టికి తెచ్చారు. లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి వైద్య సంస్థలలో పనిచేస్తున్న ఆరోగ్య సంరక్షణ నిపుణులకు, ముఖ్యంగా మహిళలకు, ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం లేకపోవడం బాధేస్తోందని అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ఉమ్మడి విధానం లేకపోవడం వల్ల చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి తమ జీవిత భాగస్వాముల నుండి విడివిడిగా జీవించాల్సి వచ్చిందని, దీనివల్ల రాజీనామాలు, వృత్తిపరమైన అస్థిరత, పరోక్ష లింగ వివక్షకు దారితీసిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభ దృష్టికి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వాన్ని అన్ని స్వయంప్రతిపత్తి గల వైద్య సంస్థలలో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానాన్ని అమలు చేయాలని, ఈ దీర్ఘకాలిక కష్టాన్ని పరిష్కరించడానికి పారదర్శక అంతర్-సంస్థాగత బదిలీ విధానాన్ని ఏర్పాటు చేయాలని లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# గడివేముల,మిడుతూరు, మండలాల సిఐటియు సమ్మె విజయవంతం

-నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి
-జి రామ్ జి బిల్లును రద్దు చేయాలి
-స్కీం వర్కర్లకి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

దేశవ్యాప్త సమ్మెలో మిడుతూరు మండలంలో కార్మిక, కర్షకులు ఎర్రజెండతో కదం తొక్కారు, సిఐటియు , వ్యవసాయ కార్మిక సంఘం. మిడుతూరు, గడివేముల మండలలో కార్మిక, కర్షక ఆధ్వర్యంలో గురువారం ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్లో మానవహారం చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మండల అధికారి ఎమ్మార్వో గారికి అర్జీ ఇవ్వడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు, జి, నాగమణి, జిల్లా నాయకురాలు, చెన్నమ్మ, అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్పర్స్ యూనియన్ మండల నాయకులు లక్ష్మీ కుమారి, ప్రమీల గారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినాక స్వతంత్రం రాకముందు కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను 29 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా చేసి కార్మికులను ఉరితాడుగా మార్చారు దేశంలో గ్రామీణ పేదలకి 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా దేశంలో 20 కోట్ల జనాభా కి అన్నం పెట్టే అతి పెద్ద చట్టాన్ని మోడీ ప్రభుత్వం ఆ చట్టాన్ని తొలగించి, 2025 వి బి,జి రాం,జీ బిల్లు తెచ్చి గ్రామీణ పేదలను మరింత పేదలుగా చేసే విధంగా చేశారు, రైతులకు నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య చట్టాన్ని తీసుకొచ్చారు దాని వలన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ఉండవు లక్షలాది రైతులు నష్టం కలిగించే చట్టం తీసుకొచ్చారు అని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, విద్యుత్ సవర్ణ ద్వారా ప్రజలపై అనేక బారాలు పడే ప్రభుత్వ చట్టాన్ని తీసుకొచ్చారు, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కర్ణ ఆపాలి, స్కీం వర్కర్లకి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి, అంగనవాడి , ఆశ ,మిడ్డే మిల్, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్, తదిత స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, పని భారాన్ని తగ్గించాలి, అధిక యాపులను తగ్గించాలి , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ,సిపిఎస్ రద్దు పాత పింఛన్దాన్ని అమలు చేయాలి, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ,టైం స్కేల్ తదితర ఉద్యోగులు రెగ్యులరేషన్ చేయాలి, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఓబులేసు, కెవిపి ఎస్, లింగస్వామి, మధ్యాహ్న భోజన నాయకులు రమణమ్మ గారు.సిఐటియు ఆటో యూనియన్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీలో కెరీర్ ప్రోగ్రామ్



**నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు ):**
శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజ్ (స్వయం ప్రతిపత్తి), నంద్యాలలోని సంబంధిత కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లోని ఐఈఈఈ రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ ఎడ్యూస్కిల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ రెడీ కెరీర్ స్తాయింగ్ రెలేవంట్ ఇన్ అన్ అయి డ్రివెన్ వరల్డ్" అనే అంశంపై ఒక రోజు కెరీర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 12 2026 న ఉదయం 11:00 గంటలకు నిర్వహించగా, విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ పాత్రలు మరియు అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాల గురించి విస్తృత అవగాహన కల్పించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఆటోమేషన్ మరియు డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, తయారీ, హెల్త్‌కేర్, ఫైనాన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ వంటి పరిశ్రమలను ఎలా పునర్నిర్మిస్తున్నాయనే దానిపై సెషన్ దృష్టి సారించింది. ఈ కార్యక్రమానికి అభిషేక్ సింగ్, హెచ్ ఆర్ రెడ్ డోర్జ్ అధిపతి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త గా (కోఆర్డినేటర్) ఎం.అమరేశ్వర కుమార్ , వ్యవహరిశీచగా, కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాదిపతి డా.ఎస్.ఎం.డి.ఫరూక్ మరియు డీన్ సిడిసి డా. జే .డేవిడ్ సుకీర్తి కుమార్ సంపూర్ణ సహకారం అందించారు. ఈ కెరీర్ ప్రోగ్రాం ద్వారా బీటెక్ విద్యార్థులకు పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలు, ఆధునిక సాంకేతికతలు, మరియు కెరీర్ మార్గాలపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## విద్యుత్ ఘాతంతో పూరి గుడిసె దగ్ధం





**మహానంది, పల్లె వెలుగు**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ ఘాతంతో పూరి గుడిసె దగ్ధమైంది. గురువారం గ్రామస్తులు వివరాల మేరకు.. పుల్లా రమేష్.. లక్ష్మీదేవి దంపతులు కూలి పనుల నిమిత్తం వెళ్లారన్నారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ ఘాతంతో మంటలు చెలరేగి పూరి గుడిసె కాలిపోవడంతో, గుడిసెలోని నిత్యవసర సరుకులు, బట్టలు, రూ.10 వేల నగదు, ఇతర వస్తువులు కాలిపోయాయని తెలిపారు. స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించిన ఫలితం లేదన్నారు. దీంతో సర్వం కోల్పోయారని బాధితులు వాపోయారు. కట్టుబట్టలతో బాధిత కుటుంబం బజారు పడిందంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

## జొన్న పంట బాగా పండింది

*-దిగుబడి వచ్చింది, గిట్టుబాటు ధరలభించింది*
*-ఆనందంలో జొన్న పంట రైతన్నలు*



**దొర్నిపాడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు న్యూస్**
దొర్నిపాడు మండలంలో సుమారు 8800లఎకరాల్లో మహేంద్ర, సీడు జొన్న పంటలను రైతులు సాగు చేశారు, రైతులు ఆశించిన రీతిలో పంట బాగా పండింది, దిగుబడి వచ్చింది ,గిట్టుబాటు ధరలు ఉండడంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనబడుతుంది, దళారుల చేతిలో జొన్న పంట రైతులు మోసపోకుండా ప్రభుత్వం పంట కొనుగోలు కేంద్రాలను మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని దొర్నిపాడు మండల రైతులు కోరుతున్నారు, ప్రస్తుతం సీడు జొన్నల రకమును బట్టి బస్తా ఒకటికి 4000 వేల నుండి 4,500 వరకు కలదు అదేవిధంగా మహేంద్ర జొన్నలు బస్తా ధర 2500 నుండి 3000 వరకు కొనుగోలు చేస్తున్నారు, కోత దశలో జొన్న పంట ఉంది పంట చేతికి వచ్చే సమయానికి ఇదే ధర ఉంటే రైతుల పెట్టుబడి, కౌలు పోను,అంతో ఇంతో చే తికొస్తుంది ప్రతి మండల కేంద్రంలో జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలాచర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు,గిట్టుబాటు ధరలు ఉండేలా ప్రభుత్వం చూడాలని రైతులంటున్నారు.

## కేంద్రానిది కార్మిక వ్యతిరేక వైఖరి-లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిందే!

**-కర్నూలులో ఉవ్వెత్తున ఎగిసిన సార్వత్రిక సమ్మె.. భారీ ప్రదర్శన, నిరసన సభ**
**-ఏకమైన కార్మిక, రైతు, జర్నలిస్ట్ సంఘాలు పెట్టుబడిదారుల కొమ్ముకాస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం**







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కర్నూలు నగరంలో నిరసన జ్వాలలు మిన్నంటాయి. కార్మిక, రైతు, కూలీ మరియు జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన ఆందోళనకారులతో కర్నూలు వీధులు ఎర్రజెండాలతో నిండిపోయాయి. శ్రమ శక్తిని దోచి పెట్టుబడిదారులకు ధారాదత్తం: అనంతరం కలెక్టరేట్ ఎదుట జరిగిన భారీ బహిరంగ సభలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ప్రభాకర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర నేత కె.రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం నేత ఆవుల శేఖర్ తదితరులు ప్రసంగించారు. 1926 నుండి అమల్లో ఉన్న 29 రకాల చట్టాలను రద్దు చేసి, కార్మికుల రక్తమాంసాలను పెట్టుబడిదారులకు దారాదత్తం చేసేందుకే కేంద్రం ఈ కొత్త లేబర్ కోడ్లను తెచ్చిందని మండిపడ్డారు. సమ్మె చేసే హక్కును, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రతా చట్టాలను ఈ కోడ్లు నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి గొడ్డలి పెట్టు: విత్తన చట్టంలో మార్పుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కంపెనీలకు లాభం చేకూర్చేలా నిబంధనలు ఉన్నాయని నేతలు ధ్వజమెత్తారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చి, గ్రామీణ, పట్టణ కార్మికుల మధ్య పోటీ పెంచి వేతనాలు తగ్గించే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ చట్టం వల్ల సామాన్యులపై మోయలేని భారాలు పడతాయని హెచ్చరించారు. జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు: ఈ సమ్మెకు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, కార్యదర్శి యు.రాజశేఖర్, మరియు ప్రతినిధులు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. సమాజంలో భాగమైన జర్నలిస్టుల హక్కులను కూడా ఈ లేబర్ కోడ్లు కాలరాస్తున్నాయని, ప్రభుత్వం తక్షణమే పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. తరలివచ్చిన అనుబంధ సంఘాలు: ఈ కార్యక్రమంలో ఐక్య వేదికల నాయకులు మునెప్ప, అంజిబాబు, నిర్మల, నాగేంద్రుడు సహా విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు, బీఎస్ఎన్ఎల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినదించారు.

## సురేందర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం

**బద్వేల్ ఫిబ్రవరి12 ((పల్లె వెలుగు)**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం లో ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరగడమైనది. ఈ కార్యక్రమంలో పట్టణం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వై శ్రీనివాసులు మరియు సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ బద్వేల్ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత వారు పాలుగ్గొని వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ రక్తహీనత లేకుండా, మంచి బలవర్ధకు ఆహారం తీసుకొని సురక్షక కాన్పు కావాలని అదేవిధంగా స్త్రీ వ్యాధి నిపుణులు మరియు వైద్యాధికారులు దగ్గర గర్భవతి సమయంలో సలహాలు సూచనలు తీసుకుని ఆసుపత్రుల నందు జరుగు రక్త పరీక్షలు, హైపర్ టెన్షన్ దయాబెటిస్ మొదలగు పరీక్షలు అన్నీ కూడా ఉచితముగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు అందించబడునని అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు జరిగినట్లయితే ఉచిత వైద్యము ఉచిత రక్త పరీక్షలు ఉచిత రవాణా కొరకు 108, మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద ప్రతి మొదటి కాన్పుకు రెండు విడతలగా 5000 రూపాయలు, ప్రభుత్వాసుపత్రుల్లో కాన్పు అయితే పట్టణము 600 అదే గ్రామీణ ప్రాంతంలో అయితే 1000 రూపాయలు మరియు ప్రైవేట్ హాస్పిటల్లో మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పు అయిన వారికి ఆరోగ్యఆసరా కింద ఐదులూరు వేల రూపాయలు అందించబడినని పేర్కొన్నది. ఈ కార్యక్రమంలో లాప్ టెక్నీషియన్ సుభాన్ వారుఆధ్వర్యంలో దాదాపు 36మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత రక్త పరీక్షలు పైన సీకె?ల్ అని మియా హిమోపిలియాకు సంబంధించినటువంటి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం సంబంధించినది మొదలగు పరీక్షలు చేయడమైనది , అదే విధంగా సంక్రమణ, అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నటువంటి వారిని ఆరోగ్య పరీక్షలు జరిపి ఏదైనా అంగవైకల్యం ఉన్నటువంటి వారిని గుర్తించి పై అధికారులకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంత ఉందని సిబ్బందికి ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ బాలికలకు సరైన వయసులో వివాహము చేయాలని బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని అదే విధంగా లింగ నిర్ధారణ జరగకుండా లింగ వివక్షత లేకుండా గర్భస్థ ముందు గర్భస్రావాలు జరక్కుండా ఆడైనా మగైనా ఇద్దరు సమానులని లింగ నిర్ధారణ పైన గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం



అయినది,ప్రతి గర్భిణీ స్త్రీ నెలలో 9వ తారీకు జరుగు ప్రధానమంత్రి మాతృత్వం అభియాన్ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్లు ఇచ్చినటువంటి సలహాలు సూచన పాటించి మంచి పోషకాహారం తీసుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్లు ఇచ్చినటువంటి పోషకాహారం కూడా ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా ఏఎన్ఎం వారు ఇచ్చు రక్తహీనత మాత్రలు గర్భవతి సమయం లో 180, 360 క్యాల్షియం మాత్రలు తీసుకోవాలని లింగ నిర్ధారణ చట్టంపై గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించి ఆడైనా మగైనా ఇద్దరు సమానమని బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పైన 108,104 102 వాహనాల పైన గర్భిణీ స్త్రీలకు వివరించడమైనది, కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన్ రావు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్న మైనది.

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం





**అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే.**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 12**
నేడు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో (ఐదు) మున్సిపల్ పరిధిలల్లో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసి కౌంటింగ్ కోసం సిద్ధంగా ఉంది. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 98 వార్డులకు, 98 టేబుల్స్, 50 మంది రిటర్నింగ్ అధికారులు, 50 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, 122 మంది కౌటింగ్ సూపర్ వైజర్ లు, 239 మంది కౌంటింగ్ అసిస్టెంట్ లను అధికారులు ఏర్పాటు చేశారు.ఐకౌంటింగ్ కేంద్రాలు..(5) మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ (బాలికల) రెసిడెన్షియల్ స్కూల్ లో 36 వార్డులకు, 36 టేబుల్స్, తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆర్యభట్ట హైస్కూల్ లో 16 వార్డులకు 16 టేబుల్స్, మరిపెడ పట్టణ కేంద్రంలో సెంట్ అగస్టీన్ హైస్కూల్ లో 15 వార్డులకు 15 టేబుల్స్, కేసముద్రం పట్టణ కేంద్రంలో ఏఎంసీ కేసముద్రంలో 16 వార్డులకు 16 టేబుల్లు, డోర్నకల్ పట్టణ కేంద్రంలో నిర్మల హైస్కూల్ రైల్వే హాస్పిటల్ లలో 15 వార్డులకు 15 టేబుళ్లను అధికారులు ఏర్పాటు చేశారు.



రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది అందుబాటులో ఉంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. దీంతో బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. విజేతలెవరో.. పరాజితులెవరో... ప్రజల తీర్పుపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# పాలకుల వైఫల్యంతోనే సీమ సాగునీటి రంగం అస్తవ్యస్తం

*-ఎత్తిపోతల' అనీ.. 'గోదావరి బనకచర్ల' అనీ సీమ ప్రజలను మభ్యపెడుతున్నారు.*

*-నంద్యాలలో 'సీమకు కావాలి -విచక్షణ జ్ఞానం' పాట విడుదల.. ప్రాజెక్టుల సాధనే లక్ష్యం!*





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

రాయలసీమ అభివృద్ధి కోసం నందమూరి తారకరామారావు, వైయస్ రాజశేఖరరెడ్డి గార్లు చేపట్టిన పలు ప్రాజెక్టులను వారి వారసులైన చంద్రబాబునాయుడు, జగన్మోహన్ రెడ్డి కొనసాగించకపోవడం వలన రాయలసీమ సాగునీటి రంగం తీవ్ర అస్తవ్యస్తంగా తయారయిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాల కిందట మొదలైన తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు - నగరి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వలన నిర్దేశిత ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరందడక పోవడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఇది పాలకుల వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు నుండి ముప్పై రోజులలో రోజుకు నాలుగు టియంసిల చొప్పున 120 టియంసిల నీరు తెచ్చే అవకాశాలు వున్నప్పటికీ ఇది వదిలిపెట్టి ఒకరేమో రాయలసీమ ఎత్తిపోతల అని మరొకరేమో గోదావరి బనకచర్ల అని ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాయలసీమతో పాటు సమగ్ర ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై ప్రజలలో చైతన్యం, సామాజిక అవగాహన పెంపొందించడానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో గురువారం నంద్యాల పట్టణంలోని ఐఎంఏ హాల్ నందు?. "ప్రతి మనిషీ లోకజ్ఞానే! ప్రతి మనిషీ తత్వవేత్తే! ప్రతి వ్యక్తీ చైతన్యవంతుడే! సీమకు కావాలి విచక్షణ జ్ఞానం !" గీతాన్ని గురురాజ గ్రూపు సంస్థల అధినేత దస్తగిరిరెడ్డి, ప్రముఖ ఈ ఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదనరావు, విశ్రాంత ఎస్ బి ఐ మేనేజర్ సిద్దిఖీ లతో పాటను ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగించేలా పాటను గీతాన్ని రూపొందించిన దశరథరామిరెడ్డికి అభినందనలు తెలుపుతూ రాయలసీమ అభివృద్ధికి కోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి చేపట్టే కార్యక్రమాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రజలలో చైతన్యం తీసుకొచ్చి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి మన హక్కులను సాధించుకోవడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాహితీ వేత్తలు మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి కోసం తాము కూడా సాహిత్యాలతో రాయలసీమ ఉద్యమానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అంతకుముందు బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, తెలుగుగంగ, యస్ ఆర్ బి సి, ఎస్కేప్ ఛానల్ దగ్గర జరిగే అస్తవ్యస్త నీటి విడుదల గురించి తద్వారా ఆయా ప్రాజెక్టుల రైతులు పడుతున్న కష్టాలతో రూపొందించిన డాక్యుమెంటరీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణారెడ్డి, న్యాయవాదులు శంకరయ్య, అసదుల్లా, నందిరైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, సాహితీవేత్తలు అన్నెం శ్రీనివాసరెడ్డి, కొప్పుల ప్రసాద్, మహమ్మద్ రఫి, గాయకులు శివరామిరెడ్డి, నారాయణగౌడ్, బాలవుశేని, ఆల్ మదర్ ఫౌండేషన్ నాయకులు ఆకుమల్ల రహీం, విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ ఎజియం శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి పండుగ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన నంద్యాల ఏఎస్పి మంద జావలి





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం గడిగిరేవుల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి ఆలయాల మహా శివరాత్రి పర్వ దినం సందర్భంగా శ్రీ దుర్గా భోగేశ్వరాలయం ను సందర్శించి బందోబస్తు ఏర్పాట్ల గురించి తగు సూచినలు నంద్యాల ఏ ఎస్ పి మేడం శ్రీమతి మందా జావళి అల్ఫోన్సా సంబంధిత అధికారులు పోలీసు సిబ్బందితో కలిసి ట్రాఫిక్ సమస్యలు భక్తులకు క్యూ లైన్ లో ఏర్పాట్ల పరిశీలన,ఎప్పటికప్పుడు అత్యవసర పరిస్థితుల గురించి సమాచార కేంద్రం ఏర్పాటు గురించి భక్తులు రద్దీగా ఉండే ప్రాంతంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అదేవిధంగా కోలేరు దగ్గర పుణ్యస్నానాలు చేయడానికి వచ్చే మహిళలకు ప్రత్యేకంగా దుస్తులు మార్చుకోవడానికి పలు ఏర్పాట్ల గురించి పరిశీలన, ఆలయం ప్రాంతంలో ప్రతినిత్యం సిసి కెమెరాలు పర్యవేక్షణ భక్తులు ఎక్కువగా వచ్చే ప్రాంతాలను గుర్తించి వాలంటీర్లు ఆలయ కమిటీ మెంబర్స్ సిబ్బంది ఏర్పాటు చేస్తే బాగుంటుందని వారిని అడిగి పలు సూచనలు ఏర్పాటు చేయాలని తగు చర్యల గురించి ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి గడివేముల ఎస్సై సిసి నాగార్జున రెడ్డిగారు , దేవాలయం జూ ఈవో చంద్ర శేఖర్ రెడ్డి , దేవాలయం చైర్మన్ కంది శ్రీనివాసులు, దేవాలయం కమిటీ సభ్యులు మరియు దేవాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మహానందిలో చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు









**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం క్షేత్ర పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నిర్వహించిన ప్రవచనాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ముందుగా ఆయన దాతల సహకారంతో నిర్మించిన కళావేదికను ప్రారంభించారు. అనంతరం పూర్ణకుంభ స్వాగతంతో ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని ఆయనను కళావేదికకు చేర్చారు. జ్యోతి ప్రజ్వలన, పూజా కార్యక్రమాలు చేసి ప్రవచనాలను ప్రారంభించారు. ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు.. నందీశ్వరుని వైభవం, మహానంది క్షేత్ర మహిమ, విశిష్టత, చరిత్ర విశేషాల గురించి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై ఎన్ . రామ్మోహన్ రెడ్డి, తహసిల్దార్ రమాదేవి, ఆలయ ఏఈవో మధు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# యురేకా సైన్స్ ఎక్స్‌పో2026 వీడియో పోటీలు -మార్చి 8 వరకు ఎంట్రీలకు అవకాశం

**రాష్ట్రవ్యాప్తంగా యురేకా సైన్స్ ఎక్స్‌పో పోటీలు జెవివి ప్రకటన**

**కాశినాయన ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు)**

సైన్స్ మాసం ఫిబ్రవరి సందర్భంగా నాలుగు సంవత్సరాలుగా సైన్సు ప్రయోగాల వీడియో పోటీలు నిర్వహిస్తున్న జెవివి ఈ సంవత్సరం కూడా రాష్ట్ర వ్యాప్త వీడియో పోటీలు నిర్వహించబోతోందని జెవివి జిల్లా కార్యదర్శి ఖాసీం వల్లి గురు వారం జెడ్ పి హెచ్ ఎస్, నరసాపురం నందు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో తెలిపారు.జెవివి కాశినాయన అధ్యక్షులు చంద్ర శేఖరాచారి మాట్లాడుతూ..ఈ యురేకా సైన్స్ ఎక్స్ పో పోటీలు వల్ల విద్యార్థుల లో నైపుణ్యాభివృద్ధి, సైన్స్ సిద్ధాంతాలను మెరుగ్గా అర్థం చేసుకుంటారని, చదువులో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఇన్నోవేషన్-టెక్నాలజీ, పర్యావరణం-వ్యవసాయ రంగం, అపోహలు- శాస్త్రీయ వివరణ లాంటి అంశాలపై విద్యార్థులు వీడియోలు చేసి గూగుల్ ఫామ్ లింక్ ద్వారా మార్చి 8వ తేదీ లోపల పంపాలన్నారు. అయితే ఈ పోటీలలో పాల్గొనే 8,9,10 విద్యార్థులందరూ యూ పి ఐ ఐడీ ద్వారా యాభై రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. జెవివి జిల్లా కార్యదర్శి ఖాసీం వల్లి మాట్లాడుతూ... ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఈ పోటీలు వేరు వేరుగా ఉంటాయన్నారు. "లో కాస్ట్..నో కాస్ట్" లో చేసిన ప్రయోగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఒక వీడియో లో గరిష్టంగా ముగ్గురు మాత్రమే పాల్గొన వచ్చున్నారు. ఒక విద్యార్థి 3 థీమ్ లలో పాల్గొన వచ్చని, అయితే ప్రతి థీమ్ కి రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీడియో నిడివి గరిష్టంగా 5 నిముషాలు మించకూడదన్నారు. యురేకా సైన్స్ ఎక్స్ పో -2026 సైన్స్ పోటీలలో ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం లో చదువుకున్న 8,9,10 తరగతుల్లో చదివే ప్రతి విద్యార్థిని ఈ పోటీలలో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు. ప్రతి జిల్లాలో ప్రతీ థిమ్ లో మొదటి, ద్వితీయ బహుమతులు ఉంటాయని, జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన వీడియో రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతుందని, రాష్ట్ర స్థాయిలో ప్రతీ థిమ్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయన్నారు. మార్చి 28వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ-సర్టిఫికెట్స్ అందిస్తారన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలిరెడ్డి,సైన్సు ఉపాధ్యాయులు సుబ్బా రెడ్డి,రాజ కుమారి,ఉపాధ్యా యులు తమ్మిశెట్టి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతా పెన్షన్ పథకాన్ని ప్రారంభించిన కేరళ




**తిరువనంతపురం:**

మొదటి దశలో 10 లక్షలకు పైగా లబ్ధి కేరళ ప్రభుత్వం మహిళా భద్రతా పెన్షన్ పథకాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న సామాజిక భద్రతా వలయానికి వెలుపల ఉన్న ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన మహిళలు, ట్రాన్స్ జండర్ లకు ఈ పథకం ప్రత్యక్ష ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. గురువారం తిరువనంతపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు, ప్రారంభమైన వెనువెంటనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పెన్షన్ చెల్లింపులు జమయ్యాయి. ఈ పథకం కింద 35 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల అర్హులైన లబ్ధిదారులకు నెలకు రూ.1,000 పెన్షన్ లభిస్తుంది. మొదటి దశలోనే 10,58,752 మంది లబ్ధిదారులకు పింఛన్ అందుకోనున్నారు. దీనికోసం ప్రభుత్వం రూ.105.87 కోట్లు కేటాయించింది. ఈ పింఛన్ కోసం 15,88,267 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, లింగ న్యాయం, సామాజిక సమానత్వాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. ఈ పెన్షన్, కొంతవరకు ఆర్థిక స్వయంప్రతిపత్తిని అందించడానికి రూపొందించబడింది, మహిళలు, ట్రాన్స్ ఉమెన్ గౌరవంగా, నిర్భయంగా జీవించడానికి వీలు కల్పిస్తుంది అని విజయన్ అన్నారు. 1957లో ఈఎంఎస్ నంబూద్రిపాద్ నేతృత్వంలోని మొదటి వామపక్ష ప్రభుత్వం అందించిన విధానాల ద్వారా కేరళ అభివృద్ధి పథం రూపుదిద్దుకున్నదని ఆయన అన్నారు. సామాజిక పురోగతి కొనసాగింపులో భాగమే ఇటీవల ప్రారంభించిన ఉచిత డిగ్రీ విద్య నిర్ణయమని ఆయన ఉదహరించారు. జెండర్ బడ్జెట్ లో కేరళ యొక్క మార్గదర్శక పాత్రను కూడా ముఖ్యమంత్రి హైలైట్ చేశారు, అన్ని శాఖలలో మహిళల కోసం ప్రణాళిక నిధులలో ప్రత్యేక వాటాను కేటాయించిన మొదటి రాష్ట్రం కేరళ అని పేర్కొన్నారు. ప్రస్తుత బడ్జెట్లో గణనీయమైన భాగం మహిళా కేంద్రీకృత కార్యక్రమాల వైపు మళ్లించబడిందని ఆయన అన్నారు. 'కుటుంబశ్రీ' వంటి క్షేత్ర స్థాయి కార్యక్రమాలు మహిళల సామూహిక సాధికారతను మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కాగా, ఉద్యోగార్థులైన యువతకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన 'కనెక్ట్ టు వర్క్' స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ జనవరి 20న ప్రారంభమైంది. మొదటి దశలో 10,000 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ₹1,000 చొప్పున జమ చేశారు.

# అడవిలోకి వెళ్లే ముందు జాగ్రత్తలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 12:**



మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పుణ్యక్షేత్రాలకు వెళ్లే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని అటవీ రేంజ్ అధికారి నాసిర్ ఝూ తెలిపారు. గురువారం రాత్రి ఆయన మాట్లాడుతూ, ఓంకారం, గుండ్ల బ్రహ్మేశ్వరం, మహానంది పుణ్యక్షేత్రాలు అటవీ ప్రాంతాలలో ఉన్నాయని పేర్కొన్నారు. అడవులు దట్టంగా విస్తరించడంతో జంతువుల సంచారం కూడా అధికమైందని అన్నారు. ఈ కారణంగా భక్తులు పుణ్యక్షేత్రాలకు వచ్చేటప్పుడు అగ్గిపెట్టెలు తీసుకొని రావద్దని అన్నారు. నిర్లక్ష్యంగా బీడీలు సిగరెట్లు కాల్చడం వల్ల అటవీ ప్రాంతానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంటుందని అన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ సంచులు కూడా తీసుకొని రావద్దని అన్నారు. సంచులు ఎక్కడంటే అక్కడ పడేయడం వల్ల జంతువులు తిని చనిపోయే ప్రమాదం ఉందని అన్నారు. అటవీ ప్రాంతాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్నారు. ప్రజలు అటవీ శాఖ సూచిస్తున్న సలహాలను పాటించి అటవీ ప్రాంతాన్ని కాపాడాలని రేంజర్ విజ్ఞప్తి చేశారు.

# మార్చిలో జిల్లా, మండల,పరిషత్‌ల ఎన్నికలు

**వేగంగా కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్కరూ.450 కోట్ల నిధులే కీలకం**




**హైదరాబాద్, ఫిబ్రవరి 12:**

తెలంగాణ రాష్ట్రంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను మార్చి నెలలో నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలు వేగవంతం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మునిసిపల్ ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే అదే ఊపును కొనసాగిస్తూ పరిషత్ ఎన్నికలకు వెళ్లాలన్న వ్యూహంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఎన్నికలు పూర్తి చేయాలన్న ఆవశ్యకత ప్రభుత్వం ముందు నిలిచింది. ఈ ఏడాది లోపల పరిషత్ ఎన్నికలు నిర్వహించకపోతే జిల్లా, మండల పరిషత్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సుమారు రూ.450 కోట్ల నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నట్లు సమాచారం. అభివృద్ధి కార్యక్రమాలపై దాని ప్రభావం పడే అవకాశముండటంతో ఎన్నికల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలనే దిశగా యంత్రాంగం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.ఇక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రాథమిక స్థాయి సన్నాహాలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. మార్చి తొలి వారంలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై పరిశీలన కొనసాగుతోందని అధికార వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘంతో సమన్వయం సాధించి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. రాజకీయ పరంగా కూడా ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బలాన్ని నిరూపించుకోవడానికి ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే వ్యూహరచనలో నిమగ్నమయ్యాయి. మునిసిపల్ ఎన్నికల ఫలితాల ప్రభావం పరిషత్ ఎన్నికలపై పడే అవకాశం ఉండటంతో అన్ని పార్టీల దృష్టి ఇప్పుడు గ్రామీణ ఓటర్లపై కేంద్రీకృతమైంది. మొత్తంగా చూస్తే ఆర్థిక పరిమితులు, రాజకీయ లెక్కలు రెండూ కలిసివచ్చే నేపథ్యంలో రాష్ట్రంలో పరిషత్ ఎన్నికల వేడి త్వరలోనే మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత రానుంది.

## అర్హులైన పేదలకు తప్పకుండా న్యాయం చేస్తాం : టీడీపీ సీనియర్ నాయకుడు జి.వి. సుబ్బారెడ్డి




**బద్వేల్ ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**
పట్టణ పరిధిలోని కుమ్మరి కొట్టాల సమీపంలో ఉన్న చెన్నంపల్లి సర్వే నెంబర్ 958/2 భూముల విషయంలో అర్హులైన పేదలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జి.వి. సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం స్థానికులతో కలిసి సంబంధిత స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్ పట్టాల కింద గతంలో పేదలకు ఇచ్చిన పట్టాలపై సమగ్రంగా పరిశీలన చేపడతామని తెలిపారు. నిజంగా అర్హత కలిగిన పేదలకు మాత్రమే పట్టాలు అందేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి చర్చించి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పేదలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, టీడీపీ అధికారంలో ఉన్నంత వరకు పేదలకు అన్యాయం జరగనివ్వబోమని స్పష్టం చేశారు. అర్హులైన వారు తమ వద్ద ఉన్న పట్టాలు, ఆధారాలతో ముందుకు రావాలని సూచించారు. అధికారుల వద్దకు వెళ్లి నిజాయితీగా అర్హత కలిగిన వారికి పట్టాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అర్హులు ఎవరూ ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, వాస్తవంగా అర్హత ఉన్న పేదల పక్షాన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ నిలుస్తుందని జి.వి. సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.?


## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు



**మహబూబాబాద్, ఫిబ్రవరి 12**
ఓట్ల లెక్కింపు సందర్భంగా 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్)అమలువిజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం.ఎలక్షన్ కమిషన్ గుర్తింపు కార్డులు ఉన్న వారికే లెక్కింపు కేంద్రంలో ప్రవేశం.జిల్లా ఎస్పీ డా.శబరీష్, ఐ.పి.ఎస్ మహబూబాబాద్ జిల్లా లోని మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, తొర్రూరు, మరిపెడ కేంద్రాలలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా.శబరీష్ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సెక్షన్ శుక్రవారం ఉదయం 6 గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు, టపాకాయలు కాల్చడం, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపునకు హాజరయ్యే అభ్యర్థులు, వారి ఏజెంట్లు నిషేధిత వస్తువులు అగ్గిపెట్టెలు, లైటర్లు, ఇంక్ బాటిల్స్, పేలుడు పదార్థాల వంటి భద్రతకు హానికరమైన ఎలాంటి వస్తువులు లెక్కింపు కేంద్రంలోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు నిర్వహించే సిబ్బందికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికే లెక్కింపు కేంద్రంలో ప్రవేశం కల్పించబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ నాయకులు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతి భద్రతలకు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేశారు.?

## నాయిని చెరువు వద్ద చిరుత సంచారం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 12:**
ఓంకార పుణ్యక్షేత్రానికి సమీపంలో ఉన్న నాయిని చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలో చిరుత పులి ఒకటి సంచరిస్తూ ఉంది. చిరుత పులి సంచరిస్తున్న సంఘటన పలువురి దృష్టిలో పడటంతో భయాందోళనకు గురయ్యారు. గత పది రోజుల క్రితం నాయిని చెరువు చెంచుగూడెంలో



సంచరిస్తూ కుక్కలను వేటాడింది. ఈ విషయం అటవీ శాఖ దృష్టికి రావడంతో చెంచుగూడెంలో కెమెరాలను ఏర్పాటు చేశారు. అధికారులు కూడా గూడెంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీపాలను ఏర్పాటు చేసిన తర్వాత చిరుతపులి జాడ కనిపించలేదు. తిరిగి గురువారం చిరుత పులి ఈ ప్రాంతంలో సంచరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విషయంపై అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రశ్నలకు ప్రధాని అతీతుడా–పార్లమెంట్‌లో ప్రశ్నలు

**ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు):**
ప్రధానమంత్రి పేరుతో నడుస్తున్న మూడు కేంద్ర నిధులపై పార్లమెంట్‌లో ప్రశ్నలు అనుమతించకూడదంటూ పిఎంవో ఇటీవల జారీ చేసిన ఆదేశాలను కేవలం పాలనాపరమైన నిర్ణయంగా మాత్రమే చూడటం సరికాదు. ఈ ఆదేశాలను ప్రజాస్వామ్య సూత్రాలపై నేరుగా చేసిన దాడిగానే పరిగణించాలి. ప్రజల నుంచి వివిధ రూపాల్లో సేకరించిన ప్రతి రూపాయిని ఎలా ఖర్చు చేస్తున్నారో తెలుసుకోవడం ప్రజల హక్కు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు దఖలు పడిన ఆ హక్కుకు పార్లమెంటే పూచీ! అటువంటిది పార్లమెంటులోనే ఆ ప్రశ్నలకు ఆస్కారం లేకుండా చేయడమంటే ప్రజల కళ్లకు గంతలు కట్టడమే! ప్రజాస్వామ్యమన్నా, రాజ్యాంగమన్నా బిజెపికి, దానిని వెనుకనుండి నడిపించే సంఘ్‌పరివార్ శక్తులకు ఏమాత్రం గౌరవం లేదన్న విషయాన్ని తాజా పరిణామం మరోసారి దేశ ప్రజల ముందు స్పష్టం చేస్తోంది. ప్రధానమంత్రి పదవిలో ఎవరున్నా వారు ప్రజలకు, పార్లమెంటుకు బాధ్యత వహించాలని, జవాబుదారీగా ఉండాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. కానీ, తాజా ఆదేశం ద్వారా ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యతకు ప్రధాని నరేంద్ర మోడీ అతీతుడన్న సందేశాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తోందనిపిస్తోంది. కోవిడ్ వంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి 2020లో ఏర్పాటు చేసిన పిఎం కేర్స్ నిధి, ప్రకృతి విపత్తులు, అల్లర్ల బాధితులకు సాయం అందించడానికి 1946లో స్థాపించిన ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి, సైన్యంతో పాటు దేశ రక్షణ చర్యల్లో పాల్గొనే ఇతర దళాల సభ్యులు, వారి కుటుంబాలకు ఆపత్సమయంలో సహాయం చేయడంకోసం ఏర్పాటు చేసిన జాతీయ రక్షణ నిధులు తాజా వివాదంలో కేంద్ర బిందువులుగా మారాయి. ఈ మూడు నిధులకు సంబంధించిన ప్రశ్నలను అనుమతించకూడదని ప్రధానమంత్రి కార్యాలయం లోక్‌సభ కార్యదర్శికి సూచించింది. లోక్‌సభ కార్యనిర్వహణ నియమావళిలోని 41(2)(8), 41(2)(17) నిబంధనలను ఉటంకిస్తూ పిఎం కార్యాలయం జారీ చేసిన ఈ ఆదేశాలు ప్రస్తుతం చర్చనీయాంశాలుగా మారాయి. ప్రభుత్వంతో ప్రత్యక్ష సంబంధం లేని, ప్రభుత్వానికి ప్రాథమిక బాధ్యత లేని వ్యక్తులు, సంస్థల గురించి ప్రశ్నలు అనుమతించకూడదని సూచించే నిబంధనలు అవి! అదే విధంగా ఈ నిధులు భారత కన్సాలిడేటెడ్ ఫండ్‌లోకి రావని కూడా ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది. ఇవన్నీ ప్రజా విరాళాలతో నడిచే నిధులు. ఇవి 'కన్సాలిడేటెడ్ ఫండ్'లో భాగం కావని చెప్పడం ద్వారా పారదర్శకత నుంచి తప్పించుకోవచ్చని భావించడం బాధ్యతారాహిత్యం. నిధి ప్రభుత్వ ఖజానాలో ఉందా లేదా అన్నది ప్రధాన విషయం కాదు. ప్రజా ప్రయోజనాల కోసం సేకరించిన నిధి అయితే దాని వినియోగంపై ప్రశ్నించే హక్కు ప్రజలకు, వారు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉందన్నది నిర్వివాదాంశం. ఇక్కడ మరో అంశం కూడా ఉంది. పార్లమెంట్‌లో ప్రశ్నను అనుమతించాలా, వద్దా అన్నది నిర్ణయించాల్సింది స్పీకర్ మాత్రమే. అంటే, పార్లమెంటుకు మాత్రమే ఆ అధికారం ఉందని అర్థం. ప్రధానమంత్రి కార్యాలయానికి ఈ వ్యవహారంలో ఎటువంటి ప్రమేయమూ లేదు.



అత్యంత కీలకమైన ఆ ప్రాథమిక రాజ్యాంగ సూత్రాన్నే తాజా వ్యవహారంలో పిఎం కార్యాలయం విస్మరించడాన్ని అంత తేలికగా తీసుకోవడానికి వీలు లేదు. కేవలం నిధుల దుర్వినియోగంపై సమాచారం బయటకు వస్తుందన్న ఆందోళన ఒక్కటే ప్రశ్నలను అడ్డుకోవడానికి కారణమని భావించలేం. పార్లమెంటుకు ప్రధానిని అతీతునిగా చూపించే ప్రణాళిక కూడా దీనిలో ఉందన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. పార్లమెంటు అధికారాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఇదే మొదటిసారి కాదు. ప్రజాస్వామ్య దేవాలయమంటూ సాష్టాంగ ప్రణామం చేసి పార్లమెంటులోకి ప్రవేశించినప్పటి నుండి నరేంద్ర మోడీ సర్కారుది ఇదే ధోరణి. తాజా ఆదేశాలు, రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మాన చర్చకు సమాధానం ఇవ్వడానికి లోక్‌సభకు హాజరు కాకపోవడం దీనికి పరాకాష్ట. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలే కీలకం. ఆ ప్రశ్నను అడ్డుకోవడమంటే ప్రజాస్వామ్య గొంతు నులమడమే! మోడీ సర్కారు విసిరిన ఈ సవాల్‌ను ఎదుర్కోవడమే ప్రజాస్వామ్య వాదుల, దేశ భక్తుల ప్రస్తుత కర్తవ్యం.

# కమతం వెంకటేష్ ను సన్మానించిన బీసీ సంఘం నాయకులు

**ఆదోని (పల్లె వెలుగు):**
ఈరోజు గురువారం ఉదయం ఆదోని పట్టణం జమ్మంకలం దేవాలయము నందు దివంగులైన కమతం వెంకటేష్ కి బీసీ సంఘం సభ్యులు ఈ రప్ప రామకృష్ణ నాగార్జున నాగేంద్ర ఘనంగా శాలువా పూలహారాలతో ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా ఈరప్ప మాట్లాడుతూ మొన్నటి రోజున ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో మీ భూమి మా హక్కు ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభలో మాట్లాడుతుండగా సడన్గా కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత ఆదోని జిల్లా జెండా రూపు కల్పన చేసిన జెండాను చూపించాడు వెంటనే సీఎం సీరియస్ దివ్యాంగుడైన కమతం వెంకటేశుని కూర్చోవయ్య తమాషాలు చేస్తావా జిల్లా నువ్వు అడిగితే ఇస్తామా ఆదోని ప్రజలు అడిగితే ఇస్తాం అని వెంగంగి మాట్లాడడం కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత 5 నియోజక వర్గాల 13 లక్షల ప్రజల ఆకాంక్ష జిల్లా కావాలని ప్రజల తరపున వాయిస్ కమతం వెంకటేష్ వినిపించడం సీఎం మాట్లాడిన మాటలు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలను కించపరచి నట్లేనని వెంటనే దివ్యాంగనికి క్షమాపణ చెప్పాలని తెలియజేశారు అలాగే ఎంతోమంది సినీ హీరోలు అభిమానులు యువత ఇతను ఆదర్శంగా తీసుకోవాలని ఆదోని జిల్లా కావాలంటే అందరూ కలిసి పోరాటాలు ఉద్యమాల్లో పాల్గొనాలని తెలియజేశారు అలాగే బాలస్వామి మాట్లాడుతూ వైకల్యం శరీరంకే కానీ ఉద్యమాలు కాదు అని నిరూపించిన జేఏసీ నాయకుడు కమతం వెంకటేష్ అన్ని వర్గాల ప్రజలు సన్మానించడం ఇది




అందరికీ ఆనందదాయకం ఆదోని జిల్లాలో ఏర్పడితే ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు విద్య వైద్యం పరిశ్రమలు కలెక్టర్ కార్యాలయం ఎస్పీ కార్యాలయం జిల్లా హాస్పిటల్ వస్తావని ఉద్యమానికి ఆయనే స్ఫూర్తి ఆయన్ని ఆదర్శంగా తీసుకుని అందరూ ఆదోని జిల్లా కోసం కలిసి రావాలని తెలియజేశారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి






**-ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప**

**ఆదోని (పల్లె వెలుగు):**
తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మాన్వి దేవేంద్రప్ప పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన టౌన్, వార్డు, మండల స్థాయి అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శుల శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల్లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, మంచిని ప్రతి ఇంటికీ చేరవేయాలి. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నాయకులు వారధిగా నిలవాలి. ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాలను కూటమి నేతలు, కార్యకర్తలు ఐక్యంగా తిప్పికొట్టాలి క్షేత్రస్థాయిలో పార్టీని మరింత శక్తివంతం చేయాలి.పార్టీ కోసం




కష్టపడుతున్న ప్రతి కార్యకర్త సేవలను గుర్తించేందుకు 'మై టిడిపి' యాప్ ఒక అద్భుత వేదిక. కార్యకర్తలు తమ కష్టాన్ని, సూచనలను ఈ యాప్ ద్వారా నేరుగా పార్టీ దృష్టికి తీసుకెళ్లవచ్చు.పార్టీ శ్రేణులందరూ తమ మొబైల్‌లో తప్పనిసరిగా టిడిపి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, దీని ద్వారా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు... ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల నుంచి



వచ్చిన పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రాష్ట్రంలో 44 వేలకుపైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

-ప్రక్రియ మరింత పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం
-సవరణలతో కార్డుల సంఖ్యలో భారీ పెరుగుదల
-మీడియా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు



పల్లె వెలుగు ఫిబ్రవరి 12:
రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై సచివాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో జి మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు అవసరమైన దిశానిర్దేశాలు చేశారు. ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేయగా, అనంతరం జర్నలిస్టు సంఘాల సూచనల మేరకు సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. తాజా సవరణలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే కార్డులు ఉండగా, ఇప్పుడు దాదాపు 21 వేలకుపైగా అదనంగా కార్డులు మంజూరు అవుతాయని వివరించారు. 2.50 లక్షలకుపైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుంచి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న 24 పత్రికలకు 17,784 కార్డులు, 25,001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390 కార్డులు మంజూరు అవుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్‌లోని రైల్వే మంత్రి కార్యాలయంలో జరిగిన భేటీలో ఈ అంశంపై చర్చించారు. టేకల్‌కోడ్ ప్రాంతంలో లైమ్ స్టోన్ నిక్షేపాలు గుర్తించామని, సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. కొడంగల్, టేకల్‌కోడ్, దౌల్తాబాద్ ప్రాంతాలను పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌చెన్నై (778 కి.మీ.), హైదరాబాద్‌బెంగళూరు (586 కి.మీ.), హైదరాబాద్‌పుణే (556 కి.మీ.) హైస్పీడ్ రైలు కారిడార్లకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 500 ఎకరాల భూమి కేటాయించేందుకు సిద్ధమని పేర్కొన్నారు. ఈ కారిడార్లు శంషాబాద్ నుంచే ప్రారంభమైతే అది ట్రై జంక్షన్‌గా మారుతుందని తెలిపారు. హైదరాబాద్‌చెన్నై హైస్పీడ్ కారిడార్ అమరావతి మీదుగా వెళ్లేలా చూడాలని, అక్కడి నుంచి బందరు పోర్టుకు రైలు మార్గం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో డ్రైపోర్ట్ నుంచి బందరు పోర్టుకు సరకు రవాణా వేగవంతమవుతుందని చెప్పారు. ఈ మూడు హైస్పీడ్ కారిడార్లకు భూ సేకరణ వెంటనే ప్రారంభించాలని కోరగా, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో పలువురు ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా 15,001 నుంచి 25,000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 కార్డులు, 15 వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226 కార్డులు, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజెన్సీలకు 68 అక్రిడిటేషన్లు ఇస్తామని చెప్పారు. 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానళ్లకు 32, 100 లోకల్ కేబుల్ ఛానళ్లకు 200, డిజిటల్ మీడియాకు 10 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో 16,056 కార్డులు, నియోజకవర్గ, మండల స్థాయిలో 28,650 కార్డులు మంజూరు అవుతాయని వివరించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అవసరమైతే మరిన్ని సవరణలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో ప్రత్యేక ప్రతిపాదనలు

*-బీసీ సంక్షేమ శాఖపై సమగ్ర సమీక్ష*
*-విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రవాణా శాఖ కార్యాచరణ*
*-202627 బడ్జెట్‌కు దిశానిర్దేశం*




హైదరాబాద్, ఫిబ్రవరి 12
బలహీన వర్గాల జీవన ప్రమాణాలు పెంపొందించేలా రాబోయే బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేటాయింపులు, విడుదలైన నిధులు, చేసిన ఖర్చులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలపై బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖలపై వేర్వేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖలో విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, బీసీ హాస్టళ్ల నిర్వహణ, స్టడీ సర్కిళ్లలో శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, కళ్యాణలక్ష్మి, రజకులు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్, కాటమయ్య రక్షణ కవచాలు తదితర పథకాల అమలుపై అధికారులు వివరాలు సమర్పించారు. నిధుల విడుదలలో ఎలాంటి ఇబ్బందులు లేవని, లబ్ధిదారులకు సక్రమంగా ప్రయోజనం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. 202627 బడ్జెట్‌లో చేర్చాల్సిన కొత్త ప్రతిపాదనలపై కూడా అధికారులకు మార్గనిర్దేశం చేశారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో బలహీన వర్గాల ఆర్థిక వృద్ధికి దోహదపడే అంశాలను ప్రాధాన్యంగా చర్చించాలని మంత్రి పేర్కొన్నారు. జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా ప్రత్యేక ప్రణాళికలు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సంబంధిత అధికారుల ఫిర్యాదు మేరకు సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహితలోని 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం జరిగిన పోలింగ్ సమయంలో సంగారెడ్డిలోని 34వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థిని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గల్లా పట్టి ఈడ్చుకెళ్లారని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. సమాచారం అందుకున్న జగ్గారెడ్డి తన అనుచరులతో పోలింగ్ బూత్‌కు చేరుకుని పోలీసుల చర్యలను ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలింగ్‌ను ఆపేస్తామని హెచ్చరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు జగ్గారెడ్డితో పాటు కార్యకర్తలను అడ్డుకున్నారు. తనపై కేసు నమోదు చేయడంపై జగ్గారెడ్డి స్పందిస్తూ, దొంగ ఓట్లను అడ్డుకున్న తమ నేతపై సీఐ దాడి చేశారని ఆరోపించారు. తమ అభ్యర్థిని కొట్టినందుకే సీఐని తిట్టాల్సి వచ్చిందని తెలిపారు. సీఐ శివకుమార్ బీఆర్ఎస్ అభ్యర్థికి సహకరించారని ఆరోపించారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినా చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనలో తప్పు ఎవరిదో న్యాయస్థానంలో తేలుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కూడా జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ నేతలు పోలీసులపై ప్రవర్తించిన తీరు గురించి ముందుగా మాట్లాడాలని సూచించారు. నిన్నటి ఘటనను తాను అక్కడితో వదిలేశానని, అయితే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా ఈ ఘటనతో సంగారెడ్డిలో రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. రూపొందించాలని ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ పరిధిలో విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ ముందుకు తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో సొంత భవనాలు లేని కార్యాలయాలకు భవన నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగ నియామకాలు, పెండింగ్ అంశాల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్, ఎంజేపి సెక్రటరీ సైదులు, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివలింగయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో నివాళులు



పల్లె వెలుగు ఫిబ్రవరి 12:
ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలి. అమరవీరులకు రెండు నిమిషాల మౌనం. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తెలంగాణ సాధనలో ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ కెవి రాష్ట్ర నాయకులు వై, వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేష వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కర్స్ ఈ సందర్భంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాలు దాటినా కూడా కార్మికులు కనీస వేతనానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నెలకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల జీవనంలో మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉద్యమ స్ఫూర్తిని తరతరాలకు అందించే లక్ష్యంతో ఈ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మనవతా పతాక గీతిక..!'




పల్లె వెలుగు ఫిబ్రవరి 12:
జో ఖో జాతాహై జిందగీమే గజల్ హై నామ్ ఉస్‌కా షాయరీ మే' అంటాడు గజల్ గురించి ఉర్దూ కవి నిదా ఫాజలీ. 'జీవితంలో దేనిని కోల్పోతామో, కవిత్వంలో అదే గజల్' అని. ఉర్దూ గజల్ మినార్లు గోల్కొండలో లేచి విశ్వ వ్యాప్తమయ్యాయి. తెలుగు గజల్స్‌కి సృష్టికర్త దాశరథి. వాటిని మిన్నంత పతాకగా ఎగరేసిన గజల్ చక్రవర్తి సినారె. ఉర్దూలో చదువుకున్న ఈ మహాకవులు ఇద్దరు తెలుగు గజల్‌కు తెరచాపలెత్తారు. సినారె "ఒక కమనీయ కవితాలహరి. ఒక గులాబీ గుచ్ఛం. ఒక మత్తకోకిల రసాత్త కూజితం" అంటారు గజల్‌ను. ఇటు ఉర్దూలోనూ, అటు తెలుగులోనూ గజల్స్ రచించి గానం చేశారు. అనేక చలనచిత్రాల్లో జావళి, గజల్స్‌ని సందర్భానుసారంగా పొందుపరిచారు. అనేక గీతాలను గజల్, రుబాయి లక్షణాలతో నడిపించారు కూడా. 'పరుల కోసం పాటుపడని నరుని బ్రతుకు దేనికని/ మూగనేలకు నీరందివ్వని వాగు పరుగు దేనికిని', 'అమ్మ ఒకవైపు, దేవతలంతా ఒకవైపు', 'ఆత్మలను పలికించేదే అసలైన భాష' వంటి గజల్స్ మనకు తెలిసినవే కదా! 1986లో వచ్చిన 'సంసారం ఓ సంగీతం' సినిమాలోనూ, తరువాత 1998లో వచ్చిన 'తోడు' సినిమాలోనూ ఒకే గజల్‌ను చేర్చారు. కవిగా సినారె వేలాది గీతాలు రచించారు. ఏ గీతం గొప్పదనం దానిదే! అయితే వాటిలోని పతాక గీతికల్లో ఇదొకటి. "ఇందరు మనుషులు దేవతలైతే/ ఎందుకు వేరే కోవెలలు" గజల్ అర్థవంతంగా సాగుతుంది. దీనిని'సంసారం ఓ సంగీతం'లో పి.సుశీల గాయం చేయగా, పుహళేంది స్వరపరిచారు. 'తోడు'లో మంగళంపల్లి బాలమురళీకృష్ణ స్వరపరచగా ఎస్.పి.శైలజ గానం చేశారు. మొదట ఆ గజల్‌ను కళ్లతో చదివి, మనసుతో వినండి. ఇందరు మనుషులు దేవతలైతే ఎందుకు వేరే కోవెలలు ఇన్ని మనసులు గీతికలైతే ఎందుకు వేరే కోయిలలు పై పంక్తులు ఈ గజల్‌కు మత్లా మత్లా అంటే ఆకాశం. నిజానికి ఉర్దూ, పార్శీకాది భాషల్లోని గజల్ ప్రాయికంగా శృంగార పరమైంది. 'ఇంతులతో మంతనం' అయిన గజల్‌ను తెలుగులో ప్రగతిశీలం, మానవతావాదం, అభ్యుదయ భావనల వైపు నడిపించారు సినారె. అందుకే మనుషులందరు మానవత్వం, ప్రేమలతోడ కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంతం లాంటి అసమానతలను రూపుమాపుకొని 'మనుషులు'గా మారితే వాళ్లే దేవుళ్లు అవుతారుడ ఇంక వేరే దేవుళ్లు ఎందుకంటూ చెబుతారు కవి. కవిత్వంలోనూ ఒకచోట "సురలకన్న కరుణాత్ముడు/ నరుడుగాక ఇంకెవ్వడు/ మందిర మెరుగని దేవుడు/ మనిషిగాక ఇంకెవ్వడు" అంటారు. తరువాత షేర్లను చూద్దాం. దూసిన కొలది దోసిలి చాలదు పరచిన కొలది పానుపు చాలదు ఇన్ని మమతలు ఘుమఘుమలాడగ ఎందుకు వేరే మల్లియలు. సినిమా విషయానికి వస్తే నవతా ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్.కృష్ణంరాజు నిర్మించిన ఈ చిత్రానికి రేలంగి నరసింహరావు దర్శకత్వం వహించారు. చంద్రమోహన్, విజయశాంతి ఇందులో ప్రధాన తారాగణం. శరత్‌బాబు, రాజేష్, పూర్ణిమ, స్వప్న ఇతర నటీనటులు. మానవ స్వభావాన్ని 'దూసిన కొలది దోసిలి చాలదు'లో చూపించిన కవి సినారె, మమతలను మించిన మల్లియలు లేవంటారు. దయ కురిపించే తలపే తీయన.లయ పలికించే చూపే తీయన. ఇన్ని మధురిమలు ఎదలో నిండగ. ఎందుకు వేరే తేనియలు. సినిమా గీతంగా మాట్లాడుకుంటున్న సందర్భంలో ఈ గజల్‌లోని రదీఫ్ ఖాఫియాల గురించి చర్చించను. దయ కురిపించే తలపు, లయ పలికించే చూపు తీయనిదని చెప్పిన కవిడ ఎదనిండా అనేకానేక మధురిమలు నిండగా వేరే తేనియలు ఎందుకు? అవసరం లేదు అంటారు. కింది 'మక్తా'లో కవి నామముద్ర 'సినారె'ను చూడవచ్చు. ఇంకా సినారె అలసినప్పుడు రాగమాలికలు చల్లని గాలులై ఊయలలూపగా వేరే ఊయలలు ఎందుకంటారు. 'మక్తా' అంటే జాగీరు. ఇది కవి జాగీరు కాబట్టి తన పేరును అంటే సినారె అనే 'తఖల్లుస్'ను నిక్షిప్తం చేశారు. అలసిన వేళ చలువ జోలలై. తలచిన వేళ రాగమాలలై. ఇన్ని గాలులు 'సినారె'ను ఊపగ. ఎందుకు వేరే ఊయలలు.మొదటగా ఈ గజల్‌ను చేర్చిన 'సంసారం ఓ సంగీతం' చిత్రంలో ఎలాంటి మార్పులేకుండా పూర్తిగా ఉంచారు. తరువాత నిర్మించిన 'తోడు' చిత్రంలో ఈ గజల్‌ను చేర్చినప్పుడు చివరి మిస్రాలోని 'ఇన్ని గాలులు 'సినారె'ను ఊపగ /ఎందుకు వేరే ఊయలలు'కు బదులు కింది పంక్తులను చేర్చారు. ఇన్ని కనులు నా ఇంట వెలుగగ ఎందుకు వేరే వెన్నెలలు మొదటి సినిమా కోసం చేర్చినప్పుడు 'ఎందుకు వేరే ఊయలలు' అన్న సినారె, తరువాత 'ఇన్ని కనులు నా ఇంట వెలుగగ/ఎందుకు వేరే వెన్నెలలు' అంటారు విశేషంగా. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ గజల్ మనిషిని మిన్నంతగా చెప్పిన రచనేకాదు, మానవతకు మణి పతాకడ పతాక గీతం కూడా! దయ కురిపించే తలపే తీయన.లయ పలికించే చూపే తీయన. ఇన్ని మధురిమలు ఎదలో నిండగ. ఎందుకు వేరే తేనియలు. సినిమా గీతంగా మాట్లాడుకుంటున్న సందర్భంలో ఈ గజల్‌లోని రదీఫ్ ఖాఫియాల గురించి చర్చించను. దయ కురిపించే తలపు, లయ పలికించే చూపు తీయనిదని చెప్పిన కవిడ ఎదనిండా అనేకానేక మధురిమలు నిండగా వేరే తేనియలు ఎందుకు? అవసరం లేదు అంటారు. కింది 'మక్తా'లో కవి నామముద్ర 'సినారె'ను చూడవచ్చు. ఇంకా సినారె అలసినప్పుడు రాగమాలికలు చల్లని గాలులై ఊయలలూపగా వేరే ఊయలలు ఎందుకంటారు. 'మక్తా' అంటే జాగీరు. ఇది కవి జాగీరు కాబట్టి తన పేరును అంటే సినారె అనే 'తఖల్లుస్'ను నిక్షిప్తం చేశారు. అలసిన వేళ చలువ జోలలై. తలచిన వేళ రాగమాలలై. ఇన్ని గాలులు 'సినారె'ను ఊపగ. ఎందుకు వేరే ఊయలలు.మొదటగా ఈ గజల్‌ను చేర్చిన 'సంసారం ఓ సంగీతం' చిత్రంలో ఎలాంటి మార్పులేకుండా పూర్తిగా ఉంచారు. తరువాత నిర్మించిన 'తోడు' చిత్రంలో ఈ గజల్‌ను చేర్చినప్పుడు చివరి మిస్రాలోని 'ఇన్ని గాలులు 'సినారె'ను ఊపగ /ఎందుకు వేరే ఊయలలు'కు బదులు కింది పంక్తులను చేర్చారు. ఇన్ని కనులు నా ఇంట వెలుగగ ఎందుకు వేరే వెన్నెలలు మొదటి సినిమా కోసం చేర్చినప్పుడు 'ఎందుకు వేరే ఊయలలు' అన్న సినారె, తరువాత 'ఇన్ని కనులు నా ఇంట వెలుగగ/ఎందుకు వేరే వెన్నెలలు' అంటారు విశేషంగా.

# చట్టబద్ధత లేని తెలంగాణ వాదన



ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య ఏర్పడిన జల వివాదాల పరిష్కారానికి కేంద్రం జల వివాదాల కమిటీని ఏర్పరిచింది. ఈ కమిటీ సమావేశానికి తెలంగాణ విశ్వాసంతో, చిత్తశుద్ధితో హాజరుకాలేదు. ఏదో ఒక లాంఛనం నెరవేర్చడానికన్నట్లుగా వచ్చింది. సమావేశంలో చర్చించవలసిన అంశాలపై కూడా దానికి స్పష్టత లేదు. కృష్ణా జలాలపై ఎప్పటిలాగే పాత పాటే పాడింది. ట్రిబ్యునల్ నివేదిక వచ్చే వరకు చెరో యాభై శాతం వాటా పంపిణీ జరపాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన 512 (ఆంధ్ర), 299 (తెలంగాణ) టీఎంసీలకు ఒక చట్ట పాతిపదిక ఉంది. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు చేసిన కేటాయింపులే ఆధారం. విభజన తరువాత ఇరు రాష్ట్రాలలో అమలులో ఉన్న ప్రాజెక్టుల చట్టబద్ధ కేటాయింపులు అలాగే ఉన్నాయి. మరి, తెలంగాణ చెప్తున్న చెరో యాభై శాతానికి ప్రాతిపదిక ఏమిటి? ఒక క్యాబినెట్ నిర్ణయం. ఈ వివాదంలో తెలంగాణ ఒక కక్షిదారు. వారి ఏకపక్ష నిర్ణయాల ఆధారంగా ఎలా నీటి పంపకాలు చేస్తారు? పైగా దీనికి చట్టబద్ధత కూడా లేదు. ఇంతకుముందు కృష్ణా బోర్డులో ఇదే వాదన చేశారు. అక్కడ, చట్టబద్ధత లేదని తిరస్కరించారు. ట్రిబ్యునల్‌లో వాదనలు తుది దశకు చేరుకున్న సమయంలో ఒక కక్షిదారు ప్రతిపాదనను ఎలా ఆమోదిస్తారు? ఈ సమావేశంలో ఒక ఆసక్తికర అంశం చర్చకు వచ్చింది అది పోలవరం, నల్లమల సాగర్ అనుసంధానికి ప్రతిపాదించిన జలాల వినియోగం. ఆంధ్రప్రదేశ్ వరద నీరు... అని వర్ణిస్తే వరదనీరు అనే భావం ఉండదని జలాల విశ్వసనీయత, లభ్యత ఆధారంగా చిత్రించటం సబబు అని కేంద్ర జల సంఘం చైర్మన్ అన్నట్లు వార్తలు వచ్చాయి. రెండు కృష్ణా ట్రిబ్యునల్స్ కూడా వరద నీరు అనే పదం వాడలేదు. మిగులు జలాలు లేక కేటాయించని జలాలు అనే పేర్కొన్నాయి. ఈ మిగులు జలాల వినియోగానికి సంబంధించి అప్పటి మైసూరు (ఇప్పుడు కర్ణాటక) రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు అనుమతించిన మిగులు జలాల వినియోగాన్ని క్యారీ ఓవర్ స్టోరేజ్‌లోనే, అలాగే బేసిన్ లోపల మాత్రమే వాడేటట్లుగా నియంత్రించాలని అర్థించింది. కానీ, ఇలా చేస్తే ఉపయోగపడగల నీరు అనవసరంగా సముద్రం పాలవుతుందని కర్ణాటక అభ్యర్థనను ట్రిబ్యునల్1 తిరస్కరించింది. ఇదే అంశంపై ట్రిబ్యునల్2లో ఈ మిగులు జలాలను మూడు రాష్ట్రాలకు పంచాలని కర్ణాటక ప్రతిపాదించింది. అలా చేస్తే సందిగ్ధత, అస్పష్టత ఏర్పడతాయని చెప్తూ ఆంధ్రప్రదేశ్‌కు 2,578 టీఎంసీల పైబడి లభ్యమయ్యే పంచబడని జలాలు... హక్కు లేకుండా వాడుకోవచ్చని ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది. వరద జలాలు అనే పద ప్రయోగం సాధారణ ప్రజానీకానికి అర్థమయ్యే పరిభాష. మిగులు జలాల పదం సాంకేతిక సందర్భంగా ఉపయోగించబడింది. కృష్ణ, గోదావరి నదుల ప్రవాహ నిడివిలో చివరిది ఆంధ్రప్రదేశ్. రెండు ట్రిబ్యునల్స్ కూడా చిట్టచివరి రాష్ట్రానికే ఈ మిగులు జలాల వినియోగానికి ప్రాధాన్యం ఇచ్చాయి. ట్రిబ్యునల్2 ముందు తెలంగాణ చాలా విచిత్రమైన, వింతైన వాదనలు చేస్తోంది. ఆ పరంపరలోనే వారు కృష్ణానదికి కడపటి రాష్ట్రం తెలంగాణ అనీ, ఆంధ్రప్రదేశ్ కాదనీ వాదించారు. ఈ సందర్భంగా ఒకటి గమనించాలి. ఆంధ్రప్రదేశ్ మిగులు జలాలను ఎత్తిపోతల పథకాలకు ఉపయోగించటం ఒక అంశం అయితే, ఆ పైన లభించే మిగులు జలాలను బేసిన్‌లో నిల్వ చేసుకోవాలంటే శ్రీశైలం, నాగార్జున సాగర్‌ల జలాశయాలలోనే. తెలంగాణకైనా ఆ రెండే కదా! ఒక విధంగా ఈ రెండు రిజర్వాయర్ల పరంగా రెండు రాష్ట్రాలను అవిభక్త కవలలుగా పరిగణించాలి. మిగులు జలాలైనా, క్యారీ ఓవర్ స్టోరేజ్ అయినా నీటి ఆవిరి నష్టాల్లో మిగులు జలాలైనా ఇద్దరు ఉమ్మడి భాగస్వాములే కావడానికి అవకాశం ఉంది. కనుక తెలంగాణకు ఎంత కాదనుకున్నా ఆంధ్రప్రదేశ్‌తో సఖ్యత, అవగాహన అవసరం. ఇది దృష్టిలో పెట్టుకొని ఇచ్చిపుచ్చుకునే ధోరణి ప్రదర్శించటం తెలంగాణకు అవసరమని గ్రహించాలి. ఇక గోదావరి జలాల విషయానికి వస్తే తెలంగాణ ఒక మొండి వైఖరి అవలంబిస్తోంది. కిందనున్న రాష్ట్రం మిగులు జలాలను వాడుకుంటే మీకు అభ్యంతరం ఏమిటి అని అడిగితే, ఆ జలాలపై వారికి హక్కు ప్రాప్తిస్తుందని సాకు చెప్తోంది. గోదావరి ట్రిబ్యునల్ తన తీర్పులో అప్పటి ఎగువ రాష్ట్రాలయిన పూర్వ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషాలలో కొన్ని ప్రాజెక్టు స్థలాల దగ్గర 75 శాతం విశ్వసనీయతతో లభించే గోదావరి జలాలలో కొంత భాగం నీరు కిందకు ప్రవహించటానికి వీలు కల్పిస్తూ, అక్కడ వినియోగాలపై కొన్ని పరిమితులు విధించింది. దీనికి భిన్నంగా పూర్వ అవిభక్త ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం ఎటువంటి షరతులు విధించకుండా... అందుబాటులో ఉన్న అన్ని జలాలను లేదా మిగులు జలాలను ఉపయోగించుకోవచ్చనే హక్కును కల్పించింది. అంతేగాక నిబంధనఅజ ప్రకారం ప్రతి రాష్ట్రం తనకు కేటాయించిన వాటాలను ఇతర బేసిన్లకు మళ్ళించవచ్చని కూడా పేర్కొంది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ పోలవరంనల్లమల సాగర్‌కు ఉపయోగించే నీరు (మిగులు జలాలైనా, నికర జలాలైనా, వరద జలాలైనా) వాడుకునే హక్కు కలిగి ఉంది. దీనిపై తెలంగాణకు ఎందుకు ఆక్షేపణలు ఉండాలి? కృష్ణా ట్రిబ్యునల్స్ అనుసరించిన ప్రాతిపదికను బట్టి... తెలంగాణ ఏ ట్రిబ్యునల్ ముందు వాదించినా, మిగులు జలాలు వారికి దక్కవు. ఈ నీటిని అన్ని రాష్ట్రాలకు పంచితే ఎవరిష్టం కనుక తెలంగాణకు ఎంత కాదనుకున్నా ఆంధ్రప్రదేశ్‌తో సఖ్యత, అవగాహన అవసరం. ఇది దృష్టిలో పెట్టుకొని ఇచ్చిపుచ్చుకునే ధోరణి ప్రదర్శించటం తెలంగాణకు అవసరమని గ్రహించాలి. ఇక గోదావరి జలాల విషయానికి వస్తే తెలంగాణ ఒక మొండి వైఖరి అవలంబిస్తోంది. కిందనున్న రాష్ట్రం మిగులు జలాలను వాడుకుంటే మీకు అభ్యంతరం ఏమిటి అని అడిగితే, ఆ జలాలపై వారికి హక్కు ప్రాప్తిస్తుందని సాకు చెప్తోంది. గోదావరి ట్రిబ్యునల్ తన తీర్పులో అప్పటి ఎగువ రాష్ట్రాలయిన పూర్వ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషాలలో కొన్ని ప్రాజెక్టు స్థలాల దగ్గర 75 శాతం విశ్వసనీయతతో లభించే గోదావరి జలాలలో కొంత భాగం నీరు కిందకు ప్రవహించటానికి వీలు కల్పిస్తూ, అక్కడ వినియోగాలపై కొన్ని పరిమితులు విధించింది. వారిగా ఉపయోగించడం జరుగుతుందని, అస్పష్టత చోటుచేసుకుంటుందని ట్రిబ్యునల్2 నివేదిక చెప్పింది. తెలంగాణ ఈ సంగతి గ్రహించి, ఆంధ్రప్రదేశ్ ప్రణాళికలకు అడ్డంకులు కలిగించటం మానుకోవాలి.

# చినజీయర్ వ్యాఖ్యలపై ఓ వైష్ణవుడి ధర్మాగ్రహం

**పల్లె వెలుగు ఫిబ్రవరి 12:**
నా వయస్సు 78 సంవత్సరాలు. ఈ వయోభారం నా మీద ఉన్న ప్రత్యేక బాధ్యతలను గుర్తుచేస్తూంటుంది. జాగ్రత్తగా ఆలోచించి మరీ మాట్లాడాల్సిన అవసరం ఉన్నదన్న సూచన చేస్తుంది. చిన్ననాటి నుంచే వైష్ణవ సంప్రదాయానికి అంకితభావంతో ఉన్న సామాన్యుడిని. త్రిదండి పెద శ్రీమన్నారాయణ జీయర్ స్వామి ఆశీస్సుల కింద 'సమాశ్రయణం' (పంచ సంస్కారం) పొందే సదవకాశం కలిగినవాడిని. ఆ అనుభవమే, నా ఆధ్యాత్మిక వ్యక్తిత్వాన్ని, నియమశీలతను జీవితాంతం నిలిచేలా మలిచింది. శైవ, వైష్ణవ, శాక్త, స్మార్త తదితర అనేక ధారలు కలిసి ప్రవహించే ఒక విశాలమైన నాగరిక, ఆధ్యాత్మిక పరంపరగా, సజీవ వాహినైన 'సనాతన ధర్మం'గా వైదిక తత్త్వాన్ని భావించాను. వైష్ణవ సంప్రదాయానికి కట్టుబడి ఉన్నప్పటికీ, హిందూ సంప్రదాయాలన్నిటినీ సమాన గౌరవంతో భావిస్తూ వచ్చాను. అందుకే, ఇటీవలి పరిణామాలు ఒక మౌనమైన విరక్తికి దారితీశాయి. ఇది కోపం కాదు, లోతైన ఒక విషాదం. దీనికి తక్షణ కారణం, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామీజీ అలవోకగా, జగద్గురు ఆదిశంకరాచార్యుల గురించి చేసిన వ్యాఖ్యలు. ఇవి పలువురు చరిత్రకారులను, పండితులను, వివిధ సంప్రదాయాలకు చెందిన నిష్ఠాగరిష్ఠ భక్తులను కలవరపరిచాయి. ఆదిశంకరాచార్యులు ఘనమైన వైష్ణవ భక్తుడని, ఆయన నాలుగు శంకర పీఠాలను స్థాపించనేలేదని, శతాబ్దాల తరువాత విద్యారణ్యులు స్థాపించారని, చినజీయర్ స్వామి వ్యాఖ్యలుగా సామాజిక మాధ్యమాలలో విమర్శలతో సహా చక్కర్లు కొడుతున్నాయి. అద్వైత వేదాంతాన్ని ప్రచారం చేసిన తరువాత ఆదిశంకరులు చిన్న వయస్సులోనే హిమాలయాలకు పోయి సమాధి పొందారని ప్రతీతి. ఆ ఆచార్యోత్తముడితో అనుసంధానించబడే శంకర పీఠాల వ్యవస్థకు ఆయనకు సంబంధంలేదనేది జీయర్ స్వామి వ్యాఖ్యల సారాంశం. ఈ వ్యాఖ్యలు సత్యమా, అసత్యమా అన్నది పక్కనపెడితే, ఆదిశంకరాచార్యుల పట్ల అపార భక్తి కలిగిన అనేకమంది మనోభావాలను అవి గాయపరిచాయన్నది మాత్రం వాస్తవం. ఆదిశంకరాచార్యులు దక్షిణంలో శృంగేరి, పశ్చిమంలో ద్వారక, తూర్పున పూరీ, ఉత్తరంలో జ్యోతిర్మఠం అనే నాలుగు పీఠాలను స్థాపించిన జగద్గురువుగా గుర్తింపు పొందిన మహనీయుడు. ఇవి భారత ఉపఖండమంతటా వేదాధ్యయనాన్ని, ఆధ్యాత్మిక క్రమశిక్షణను, ఐక్యతను కాపాడే ఆధ్యాత్మిక మౌలిక స్తంభాలుగా భావితమయ్యాయి. ఆదిశంకరుల జీవన కాలానికి సంబంధించిన వివరాలలో చరిత్రకారుల అభిప్రాయాలు ఒకింత భిన్నంగా ఉన్నాయి. అయితే అద్వైత చింతనాభివృద్ధిలో ఆదిశంకరుల ప్రాథమిక కీలక పాత్రను గానీ, శంకర పీఠాల వ్యవస్థతో ఆయన అనుసంధానాన్ని గానీ చరిత్రాధ్యయనం ఎప్పుడూ గంభీరంగా ప్రశ్నించలేదు. ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలపై ఆయన వ్యాఖ్యానాలు ఇప్పటికీ హిందూ ధర్మానికి కేంద్ర స్తంభాలు. మధ్య యుగాలలో హిందూ ధార్మిక సంస్థలను పునరుజ్జీవింపజేసిన మహనీయుడిగా విద్యారణ్యులను గౌరవిస్తారు. కానీ శంకర పీఠాలను ఆదిశంకరాచార్యులు కాదు, విద్యారణ్యులే స్థాపించారన్న వాదన సాధారణంగా అంగీకృతమైన చారిత్రక లేదా సంప్రదాయ కథనంలో భాగంగా కనిపించదు. అయితే, ఆ వాదన కంటే ఎక్కువగా కలవరపెట్టే అంశం: అలాంటి వ్యాఖ్యల ధోరణి, దిశ. సంప్రదాయ భేదాల ముసుగులో ఒక మహత్తర సామూహిక ఆధ్యాత్మిక వారసత్వాన్ని, వర్గీయ వ్యాఖ్యానాల ద్వారా తగ్గించినట్టు అనిపించినప్పుడు, సనాతన ధర్మంలో అనవసర విభేదాలు పుట్టే ప్రమాదం ఉంటుంది. అవసరమా? జగద్గురువుగా ప్రసిద్ధికెక్కిన ఆదిశంకరాచార్యులు వైష్ణవులు, శైవులు, స్మార్తులు తదితర అన్ని సంప్రదాయాల వారిచే సమరీతిలో గౌరవింపబడుతూ వచ్చిన ఐక్యతా ప్రతీక. వైష్ణవ క్రమశిక్షణలో పెరిగినవాడినైనా, విశాలమైన హిందూ నాగరిక దృష్టికోణానికి కట్టుబడి ఉన్నవాడిగా, ఈ పరిణామం ఒక అసహజమైన అశాంతిగా భావన కలుగుతున్నది. అభిప్రాయభేదాలకు ఆస్కారం ఇస్తూనే, సాధారణ తత్త్వజ్ఞానాన్ని చెరిపేయని పరంపర కారణానే సనాతన ధర్మం సజీవ వాహినిగా నిలిచింది. ఆ సున్నితమైన సమతౌల్యాన్ని మనం కోల్పోకూడదు. అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత... ఈ మూడు ప్రధాన వేదాంత సంప్రదాయాల వర్తమాన ప్రతినిధులను, ఆచార్యులను సందర్శించే, ఆశీస్సులు పొందే భాగ్యం నాకు పలుమార్లు లభించింది. ఆ అనుభవాల ద్వారా స్పష్టంగా అర్థమైంది ఏమిటంటే, భారత తత్వశాస్త్రం గతానికి చెందిన ఒక అవశేషం కాదు, అనాది నుంచి నేటిదాకా ప్రవహిస్తున్న సజీవధార. ఆ ధారను ముందుకు తీసుకువెళ్తున్న మహనీయులు తమ విజ్ఞానాన్ని గంభీరతతోనే కాకుండా, కృపతో, సంయమంతో జీవింపజేస్తున్న ప్రతినిధులు. వారితో మాట్లాడుతుంటే, సజీవమైన ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని ప్రత్యక్షంగా అనుభవించినట్లుగా భావన కలగడం సహజం. ఆదిశంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు ఆదిలో కానీ, కాలగమనంలో కానీ, వారివారి తత్త్వ జ్ఞానాన్ని నలుదిక్కులా ప్రసరింపజేశారే కానీ, పరస్పర ప్రత్యర్థులుగా వ్యవహరించలేదు. ఈ ముగ్గురు మహా ఆచార్యులు తమ తమ కాలాల ఆధ్యాత్మిక అవసరాలకు స్పందనగా అవతరించారు. విభజన, అయోమయం వ్యాప్తిలో ఉన్న కాలంలో శంకరాచార్యులు అద్వైత వేదాంతాన్ని ప్రతిపాదించి ఆత్మజ్ఞానాన్ని వెలిగించారు. అదే ఏకత్వ దర్శనం. ఉపనిషత్తుల ఆత్మజ్ఞానంపై, అంతర్గత మేల్కొలుపుపై ఆయన పునఃప్రాధాన్యాన్ని నెలకొల్పారు. వివిధ







దేవతారూపాలను, క్రమబద్ధమైన తర్కాన్ని, ఆధ్యాత్మిక సాధనను సమన్వయపరిచే ఒక విశాల సమ్మేళనాన్ని ఆయన తత్వం అందించింది. వేదజ్ఞానాన్ని సంరక్షించి, తరతరాలకు అందించే స్థిరమైన పీఠాల ఆవిర్భావానికి అది దారితీసింది. అద్వైత తత్వహృదయంలో, సర్వసత్త్వంలో నిగూఢంగా ఉన్న ఏకత్వ ప్రకటన ఉంది. రామానుజాచార్యులు విశిష్టాద్వైతం ద్వారా భక్తి, ప్రపత్తి మార్గాలను ప్రజలందరికీ అందించారు. భక్తి భూమికను పూర్తిగా పునర్నిర్మించారు. బ్రహ్మన్ ఏకత్వాన్ని అంగీకరిస్తూనే, జగత్తు యథార్థతను, జీవాత్మ వ్యక్తిత్వాన్ని ఆయన సమర్థించారు. ఈ రెండింటినీ శ్రీమన్నారాయణుడితో గాఢమైన సంబంధంలో బంధించారు. ఫలితంగా భక్తి, ప్రపత్తి మార్గాలు సామాన్యులకూ అందుబాటులోకి వచ్చాయి. సామాజిక అడ్డంకులను దాటుతూ, భక్తిని జీవనంలో ఆచరించే కరుణగా మారుస్తూ, ఆయన దృక్కోణం విస్తరించింది. మధ్వాచార్యులు ద్వైత వేదాంతాన్ని ప్రతిపాదించారు. దేవుడు, జీవుడు, పదార్థం మధ్య నిత్యమైన భేదాన్ని స్థాపిస్తూ, భేదం లోపం కాదు, భక్తిని అర్థవంతం చేసే దైవ సంకల్పం అనే విషయాన్ని బోధించారు. 'పంచభేద' సిద్ధాంతం ద్వారా విశ్వాసంలో వ్యక్తిత్వాన్ని కాపాడుతూ, విష్ణువుకు నిత్య సేవనే కేంద్రంగా కలిగిన ఒక దృఢమైన, వాస్తవోన్ముఖ భక్తిని అది ప్రేరేపించింది. రాఘవేంద్రస్వామి మఠం ద్వారా, ఈ సంప్రదాయం కొనసాగుతోంది. ఈ సంప్రదాయాలన్నింటి ద్వారా స్పష్టమయ్యేది ఒకే ఒక్క విషయం. అద్వైతం, విశిష్టాద్వైతం, ద్వైతం పరమసత్యంపై పరస్పర పోటీ వాదనలు కావు. ఒకే పరమసత్యానికి మూడు సంపూర్ణ వ్యక్తీకరణలు మాత్రమే. ఈఅవగాహనను విస్తరించగలిగే ఒక కొత్త దృక్కోణాన్ని ప్రతిపాదించాల్సిన చోట, ఆదిశంకరాచార్యుల గురించి చినజీయర్ స్వామి చేసిన వ్యాఖ్యలు వినూత్న భావాలు, ఆలోచనలుగా కాకుండా అసందర్భంగా అనిపించాయి. సనాతన ధర్మానికి నిబద్ధులైన అనేకమంది భక్తుల్లో, వేదనను, కలవరాన్ని కలిగించాయి. అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత సంప్రదాయాల వర్తమాన ఆచార్యులు చినజీయర్ స్వామీజీ, శంకర పీఠాధిపతులు, మంత్రాలయ పీఠాధిపతి ఒకే వేదికపై ఆసీనులై, విశ్వహిందూ ధర్మాన్ని ప్రపంచానికి మరింత బలంగా పరిచయం చేయాలి. సనాతన ధర్మానికి తాము సంరక్షకులమన్న భావన కలిగించాలి.

# భక్తులందరికీ ప్రశాంత మల్లన్న దర్శనం

***భక్తుల రద్దీకి తగ్గట్లు సమగ్ర సదుపాయాలు***
***ఫిబ్రవరి 13 నుండి16 తేదీల్లో టోల్‌గేట్ రుసుము మినహాయింపు***
***24 గంటల ప్రయాణ రాకపోకలకు అనుమతి***
***జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా***

**పల్లె వెలుగు శ్రీశైలం**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, భక్తులు ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు 2,59,050 మంది భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకున్నారని తెలిపారు. నిన్న ఒక్కరోజే 69 వేల మంది భక్తులు దర్శనం చేసుకోగా, బుధవారం రాత్రి శివస్వాములు అధిక సంఖ్యలో దర్శనానికి హాజరయ్యారని చెప్పారు. నడకదారిన కైలాస మార్గం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారని వివరించారు. రానున్న రెండు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పాతాళగంగ వద్ద పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు స్నాన ఘట్టాల వద్ద సమగ్ర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 75 వేల మంది భక్తులు





పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించారు. దుస్తులు మార్చుకునే గదులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, పారిశుధ్య చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రవాణా సౌకర్యాల విషయమై ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి నంద్యాల – శ్రీశైలం మార్గంలో బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున ఏపీఎస్ఆర్టీసీ తరఫున 1,800 బస్సులు, తెలంగాణ రాష్ట్రం నుండి 1,000 బస్సులు, ఇతర ప్రాంతాల నుండి మొత్తం 3,000 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బస్సుల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసు, అటవీ శాఖ, దేవస్థానం మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పటిష్ట ప్రణాళిక అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 13, 14, 15, 16 తేదీల్లో టోల్ గేట్ల వద్ద రుసుము మినహాయింపు కల్పించినట్లు ప్రకటించారు. రాత్రివేళల్లో కూడా నిరంతర రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. జంతు సంరక్షణలో భాగంగా అటవీ ప్రాంతంలో వాహనదారులు గంటకు 30 కి.మీ. వేగ పరిమితిని పాటించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి ప్రయాణాల్లో భద్రతా దృష్ట్యా ఒకేసారి పది వాహనాలను కాన్వాయ్ రూపంలో అనుమతించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నడకదారిలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో రెండు, ఐదు లీటర్ల ప్లాస్టిక్ బాటిళ్లకు అనుమతి లేకపోవడంతో అటవీ శాఖ అనుమతి పొంది బుధవారం మధ్యాహ్నం నుండి అర్థ లీటర్ నీటి బాటిళ్లను తీసుకురావడానికి అనుమతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భక్తుల క్యూలైన్లలో తాగునీటి సదుపాయంతో పాటు చిన్నారులకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం ఒక్కరోజే 71 వేల మంది భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా భక్తులు మరింత సౌకర్యవంతంగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు, భద్రతా ఏర్పాట్లకు భక్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వంచే పట్టువస్త్రాల సమర్పణ






**పల్లె వెలుగు శ్రీశైలం..**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర దేవదాయశాఖ గౌరవ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డిగారు, స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డితో కలిసి శ్రీస్వామిఅమ్మ వార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సమర్పణ కార్యక్రమంలో దేవదాయ కమిషనరు, శ్రీ కె. రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్ , ధర్మకర్తల అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు వారు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమములో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సమర్పణ సంకల్పం, వస్త్రాలకు పూజాదికాలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.అనంతరం మంత్రివర్యులు మరియు స్థానిక శాసనసభ్యులవారు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి ప్రదక్షిణ పూర్వకంగా స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. కాగా ఎంతో చారిత్రక ప్రసిద్ధి పొందిన శ్రీశైలక్షేత్రంలో ఎందరో చక్రవర్తులు, రాజులు, రాజకుటుంబీకులు మొదలైన వారు ఆయా ఉత్సవ సందర్భాలలో శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించేవారని ప్రతీతి.ఈ సంప్రదాయాన్ని అనుసరించే రాష్ట్ర ప్రభుత్వం ఏటా మహాశివరాత్రి మరియు దసరా మహోత్సవాలలోనూ శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను అనవాయితీగా సమర్పిస్తోంది.

# లేబర్ కోర్సులను రద్దు చేయాలి





**ఆదోని (పల్లె వెలుగు):**

కేంద్ర ప్రభుత్వం మోడీ విధానాలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్సను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత కల్పించాలని సమ్మె విజయవంతం సిఐటియు ఏఐటీయూసీ ఐఎఫ్టియు రైతు, కర్షక, ఉద్యోగ సంఘాలు. ఈరోజు ఆదోని పట్టణంలో కార్మిక సంఘాలు రైతు కర్షక బ్యాంకు ఉద్యోగుల, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మంగళ ఆంజనేయ స్వామి గుడి నుండి సమ్మె లో భాగంగా ఏరియా హాస్పిటల్ వరకు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని , ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని తదితర డిమాండ్లతో జరిగిన సమ్మె సభ లో సిఐటియు అధ్యక్షులు పిఎస్ గోపాల్, ఐ టి యు సి కార్యదర్శి ఎంకన్న ఐఎఫ్టియు నాయకులు ఎంకప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే అజయ్ బాబు ఐఎఫ్టియు జిల్లా నాయకులు నరసన్న, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాగరాజు, ఏపీ ఎన్జీవోస్ కార్యదర్శి ఉషారాణి , అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి సరోజ జానకి. ఆశ వర్కర్స్ యూనియన్ లత, వ్యవసాయ కార్మిక సంఘం కే లింగన్న, వీరు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్ చి కొత్తగా లేబర్ కోడ్స్ తీసుకురావడం వల్ల కార్మికులను బానిసలుగా మార్చే పని గంటల విధానాన్ని పెంచడానికి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు స్కీం వర్కర్లందరికి కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా చట్టం చేయాలని ప్రభుత్వరంగ సంస్థలు బ్యాంకు ఎల్ఐసి రైల్వే పోస్టల్ బిఎస్ఎన్ఎల్ తదితర సంస్థలను రక్షించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పనిభారాన్ని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అంగనవాడి ఆశ పంచాయితీ మున్సిపాలిటీ తదితరుల వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానం రద్దు చేయడం వల్ల 10 గంటల వరకు పని చేయించుకోవాలని కూటమి ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో భవన హమాలీ కార్మికులందరికీ సమగ్ర చట్టం తీసుకురావాలని వారి కుటుంబాలకు భద్రత కల్పించాలని అన్నారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక లకు ఉపాధి కల్పించి చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. కావున దేశవ్యాప్తంగా ఈరోజు సమ్మెలో కార్మికులందరికీ లేబర్ కోడ్స్ రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాని అమలు చేయాలని తదితర డిమాండ్లతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికులకు ఉద్యోగులకు రక్షణ కల్పించే విధంగా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల కార్యదర్శి లో డి లక్ష్మన్న వీరేష్ సమ్మెకు మద్దతు తెలియజేశారు. సిఐటియు నాయకులు తిప్పన్నా వీరారెడ్డ. బి వెంకటేష్ డి.రామాంజనేయులు, జె రామాంజనేయులుణ. కృష్ణమూర్తి హనుమంతు కే నాగరాజు అజీమ్ ఖాన్ పాండు, రాజు ఏఐటీయూసీ నాయకులుణ భీమేష్ ఓబి నాగరాజు గోపాల్ లక్ష్మారెడ్డి ఐ ఎఫ్ టి యు నాయకులు అఖండ విద్యార్థి యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీర్యాలీ

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12**




గురువారం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ సిఐటియు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు సమావేశమై ప్రసంగించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ సిఐటియు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్, గారలు మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక వర్గానికి ఉపయోగపడే 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని మతోన్మాద బిజెపి పసిస్టు ప్రభుత్వం ఆ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా నాలుగు లేబర్ కోర్స్ గా కుదించడం జరిగినది దాని మూలాన ఈరోజు కార్మిక వర్గం రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడుతున్న దృశ్య కనీస వేతనాలు అడిగే పరిస్థితి ఉండదు ఉద్యోగ భద్రత ఉండదు సమ్మె చేసే హక్కు ఉండదు కనుక లేబర్ కోడ్స్ అన్నిటిని వెంటనే రద్దుచేసి 29 కార్మిక చట్టం యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కనీస వేతనాలు కల్పించాలి సెంట్రలైజర్ కిచెన్ విధానం రద్దు చేయాలి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని సివిల్ సప్లై హమాలీ కార్మిక వర్గాన్ని ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని మునిసిపల్ గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని అసంఘటిత రంగ కార్మిక సంఘాలైన అమాలి తదితర గ్రామీణ కార్మికులను సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఇవన్నీ అమలు జరిగే వరకూ సమరశీల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అక్క ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ భాష తెలంగాణ రైతు కూలీ సంఘం ములుగు జిల్లా కార్యదర్శి పల్లెబోయిన స్వామి, అధ్యక్షులు బానోత్ నరసింహ, న్యూ డెమోక్రసీ నాయకులు బొమ్మిడి సాంబయ్య, ఏఐటియసి నాయకులు మొలుగూరి రాంబాబు, ముత్యాల రాజు, కొక్కుల రాజేందర్, దేవేందర్,పోరెడ్డి ప్రమీల కమలక్క భారతి భారతి సరోజన రాజకుమారి కుమారి, కొక్కుల రాజేందర్ దేవేందర్ ఐలయ్య శ్యాంసుందర్ బుడిమె సదయ్య మంకీ డి కృష్ణ,, ఆశ నాయకులు నీలాదేవి రమాదేవి, మున్సిపల్ జయాకర్ సుధర్శన్, సి ఐ టి యు, నాయకులు మహేష్, ప్రవీణ్, రవి,తదితరులు పాల్గొన్నారు,

# అన్యమతస్థులతో అన్యోన్య బంధం

**పల్లె వెలుగు**

భిన్న మతాలకు చెందినవారు శాంతి సామరస్యాలతో కలసికట్టుగా జీవించేలా చేయడమెలా? ఇది, ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న మహా సవాళ్లలో ప్రధానమైనది. మత సంబంధమైన అధిక సంఖ్యాక వాదం ప్రాతిపదికన పశ్చిమాసియా, దక్షిణాసియాలలో జాతిరాజ్యాల ఏర్పాటు, ఐరోపా, ఉత్తర అమెరికా దేశాలకు క్రైస్తవేతరుల వలసలు తీవ్ర కలహాలు, తరచు హింసాత్మక ఘర్షణలకు కారణమయ్యాయి. దురహంకారం, ఆధిక్యతా భావన పదే పదే సహనం, పరస్పర అవగాహనపై విజయం సాధిస్తున్నాయి. భిన్న మతాల మధ్య మరింత అవగాహనను పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అమెరికా విద్వజ్ఞుడు థామస్ ఆల్బెర్ట్ హోవార్డ్ తన పుస్తకం ప్రేరణాత్మకంగా స్పష్టపరిచారు. హోవార్డ్ పుస్తకం ప్రధానంగా క్రైస్తవంపై దృష్టిని కేంద్రీకరించింది. క్రైస్తవ ధర్మశాస్త్రజ్ఞులు ఒకప్పుడు తమ మతమే నిజమైన మతమని సునిశ్చితంగా విశ్వసించేవారు. ఆ విషయమై గట్టిగా వాదించేవారు. ఇరవయో శతాబ్దంలో ఈ ధోరణి క్రమంగా మారింది. ఆధ్యాత్మిక అహంకారానికి పేరుబడిన రోమన్ కేథలిక్ చర్చ్ 1960లలో ఇతర మతాలను అంగీకరించడం ప్రారంభించింది. 1964లో పోప్ జారీ చేసిన ఒక ఆదేశంలో 'వివిధ క్రైస్తవేతర మతాల నైతిక, ఆధ్యాత్మిక విలువలను గుర్తించి, గౌరవించాలని' పేర్కొన్నారు. మతాల మధ్య సంభాషణను ప్రతిపాదించి, ప్రోత్సహించిన ఇద్దరు ప్రముఖ భారతీయుల గురించి హోవార్డ్ తన పుస్తకంలో విపులంగా రాశారు. వారిలో మొదటి వ్యక్తి మొగల్ చక్రవర్తి అక్బర్. 1952లో ప్రముఖ చరిత్రకారుడు మఖన్‌లాల్ రాయచౌధురి రాసిన 'దీన్ ఇ ఇలాహి : అక్బర్ మతం' అనే పుస్తకం ఆధారంగా అక్బర్ గురించి హోవార్డ్ రాశాడు. ఆయన ఉటంకించిన ఆ చక్రవర్తి లేఖ ఒకటి నన్ను బాగా చకితుడిని చేసింది. తన సమకాలికుడు అయిన స్పెయిన్ రాజు రెండవ ఫిలిప్‌కు రాసిన లేఖ అది. యూదులు, ముస్లింలను స్పెయిన్ నుంచి బహిష్కరించిన తరువాత ఆ యూరోపియన్ దేశంలో కేథలిక్ క్రైస్తవ మత విశ్వాసాలు, సిద్ధాంతాలలో సంకుచితత్వం పెరగసాగింది. భారత్ నుంచి స్పెయిన్ నేర్చుకోవాలని రెండవ ఫిలిప్‌కు రాసిన లేఖలో అక్బర్ సూచించాడు. 'ఇక్కడ తాను పుట్టి పెరిగిన, జ్ఞానార్జనకు, స్వీయ జీవన రీతులకు ఆలంబనగా ఉన్న మతాన్ని అనుసరించడంలో కారణాల గురించి ఎవరూ విచారణశీలురు కారు. ప్రతి ఒక్కరూ తమ స్వీయ మత మార్గంలో నడుస్తారు. తద్వారా మానవ మేధ ఉత్కృష్ట లక్ష్యమైన సత్యాన్ని తెలుసుకొనే సాధ్యాసాధ్యాలనుంచి తమకు తాము మినహాయింపబడతారు. ఈ కారణంగా మేము మా దేశంలో అన్ని మతాల ఆచార్యులు, విద్వాంసుల సదస్సులు నిర్వహించి, వారి సునిశితమైన చర్చలు, వివేకదాయక ప్రవచనాలు, ఉజ్వల ఆశంసల నుంచి జ్ఞానవంతులమవుతుంటాము'. మతాల మధ్య సంభాషణను ప్రతిపాదించిన రెండవ మహోన్నత భారతీయుడు స్వామి వివేకానంద. అక్బర్‌కు కొన్ని శతాబ్దాల తరువాత జీవించిన వివేకానంద గురించి హోవార్డ్ సుదీర్ఘంగా రాశారు. 1893లో షికాగోలో జరిగిన సర్వ మత ప్రతినిధి సభలో వివేకానంద ప్రసంగానికి ప్రాధాన్యమిచ్చారు. తొలుత ఆ సభ లక్ష్యాలను ప్రస్తావించి వివేకానంద ప్రసంగ భాగాలను ఉటంకించారు. వాటిలో మొదటిది : 'సకల ప్రపంచానికి సహనాన్ని, విశ్వజనీనతను బోధించే ఒక శ్రేష్టమైన మతానికి చెందినవాడినని నా గురించి చెప్పుకోవడం నాకు ఎంతో గర్వంగా ఉంది. విశ్వ విశాలమైన సహనాన్నే కాక, మేము సమస్త మతాలూ సత్యమైనవే అని ఆమోదిస్తాము. ఈ సమస్త ధాత్రిపైన అసహనానికీ, హింసకు గురి అయిన అన్ని మతాల వారినీ, అన్ని దేశాలకు చెందిన వారిని, వారు శరణార్థులై వచ్చినప్పుడు ఆదరించి, వారికి భద్రత కలిపించిన ఉదారమయమైన మతం మాది అని చెప్పుకోవడానికి నేను గర్విస్తున్నాను'. రెండో ఉటంకింపు మరింత ముఖ్యమైనది: 'మత వైషమ్యం, అంధ విశ్వాసం. దీని భయంకర ప్రవృత్తి అయిన మత విద్వేష మాత్సర్యం ఈ సుందరమైన ధరిత్రిని ఎంతకాలంగానో అంటి పెట్టుకొని ఉండనే ఉన్నాయి. ఇవాళ ఉదయం ఈ మత మహాసభ గౌరవార్థం మోగిన ఘంటా నాదం అన్నిరకాల మత మూర్ఖత్వాన్ని, మత పరమైన హింసాపరత్వాన్ని కత్తితోనో లేదా కలంతోనో సాగించే మత దౌర్జన్యాన్ని, ఒక గమ్యాన్ని ఆశించి గమించే వారి మధ్య వైమనస్యాన్ని తుదముట్టించే మృత్యుఘంటిక అవుతుందని ఆశిద్దాం'. మహాత్మాగాంధీని కదాచిత్తుగా హోవార్డ్ ప్రస్తావించారు. ఆయన మత చింతనను లోతుగా పరామర్శించలేదు. వాస్తవానికి గాంధీ ఒక మత బహుళత్వ వాది. అక్బర్, వివేకానంద కంటే మరింత ప్రగాఢమైన, మౌలికంగా భిన్నమైన మత చింతకుడు. హిందూయేతర మతాలతో ఆయన తన సంభాషణను సాగించడమే కాదు ఒక సామాజిక కార్యక్రమంగా కూడా దాన్ని ఆచరించారు. దక్షిణాఫ్రికాలోను భారత్‌లోను ఆయన నిర్వహించిన సత్యాగ్రహాలు సమస్త ప్రపంచ మతాలకు చెందిన వారిని తమ ప్రభావశీల పరిధిలోకి తీసుకురావడానికి ప్రయత్నించాయి. ఆయన ఆశ్రమాలలో భిన్న మతాలకు చెందినవారు ఉండేవారు. నిరంతరం సన్నిహితంగా, పరస్పర గౌరవాదరాలతో కలసిమెలసి ఉండేవారు. గాంధీ ఆశ్రమాలలో రోజూ జరిగే సర్వ మత ప్రార్థనా సమావేశంలో భిన్న మతాల పవిత్ర గ్రంథాల నుంచి గీతాలు, శ్లోకాలు, సూక్తులు చదివేవారు, గానం చేసేవారు. ఇదొక వినూత్న, మత అనుష్ఠానం. యుద్ధాలతో సంక్షుభితమవుతున్న నేటి ప్రపంచానికి ఆ మానవీయ మతాచరణ ఉపయుక్తత ఎంతో ఉంది. నాస్తికుల వలే కాకుండా మానవ అవగాహనాశక్తికి అతీతమైన ఒక సర్వోన్నత శక్తి, ఒక ఉత్కృష్ట స్ఫూర్తి ఉందని గాంధీ అంగీకరించేవారు. మత విశ్వాసుల వలే కాకుండా తన మతమే భగవంతుడికి ఒక ప్రత్యేక, ఉన్నతోన్నతమైన బాట నిర్మించిందని గాంధీ ఎన్నడూ విశ్వసించలేదు. 1924లో 'భగవంతుడు ఒక్కడే' అన్న వ్యాసంలో ఆయన ఇలా పేర్కొన్నారు: భారతావని నుంచి ఇస్లాం, క్రైస్తవంను తొలగించాలని హిందువులు ఆశించడం ఒక పనికిమాలిన విషయం, అదొక వ్యర్థ వ్యవహారం మాత్రమే అవుతుంది.. అలాగే ముస్లింలు తాము విశ్వసించే ఇస్లాం మాత్రమే ఈ ప్రపంచాన్ని ఏలాలని కోరుకోవడమూ వ్యర్థమే... సత్యం ఏ ఒక్క మతం, ఏ ఒక్క మత గ్రంథం సొంత సొత్తుకాదు. అటువంటి సంకుచితత్వాలను తిరస్కరించిన ఉదాత్తుడు కనుకనే మత మార్పిడులను ఏ మతస్థుడు చేపట్టినా దాని ప్రయోజనాన్ని గాంధీ సంశయించేవారు. 'మిషనరీ కార్యకలాపాల మూల కారణంలో తాము విశ్వసించే మతం తమకే కాదు యావత్ప్రంచానికి నిజమైనది, ఏకైక మోక్ష ప్రదాయిని' అన్న భావన ఉంటుంది. అయితే భగవంతుడు లక్షలాది మార్గాలలో మనకు సామీప్యంలో ఉన్నాడనేదే సత్యం. దీన్ని మనం అర్థం చేసుకోలేకపోతున్నాం. ఈ దృష్ట్యా మిషనరీ కార్యకలాపాలలో నిజమైన వినయం అనేది కొరవడింది. తన గురించి గాంధీ ఇలా చెప్పుకున్నారు: 'ఒక ఆదివాసీ కంటే నేను ఆధ్యాత్మికంగా సమున్నతుడిననే భావన నాకు లేదు. ఆధ్యాత్మిక ఆధిక్యతా భావం చాలా ప్రమాదకరమైనది'. తన సొంత మతానితో పాటు ఇతర మతాలనూ గౌరవించడం, భిన్న మతాల ప్రజలతో స్నేహపూరితంగా ఉండడం అనేది కేవలం గాంధీ వ్యక్తిగత అభీష్టం కాదు అదొక రాజకీయ అనివార్యత కూడా. 'మిషనరీ కార్యకలాపాల మూల కారణంలో తాము విశ్వసించే మతం తమకే కాదు యావత్ప్రంచానికి నిజమైనది, ఏకైక మోక్ష ప్రదాయిని' అన్న భావన ఉంటుంది. 1941లో కాంగ్రెస్ సభ్యులు ప్రతి ఒక్కరూ అనుసరించి తీరవల్సిన 'నిర్మాణ కార్యక్రమం' నొకదాన్ని గాంధీ ప్రతిపాదించారు. ఒక చిన్న పుస్తకంలో దాన్ని వివరించారు. ఆ పుస్తకంలో ఆయన ప్రస్తావించిన అంశాలలో అస్పృశ్యత రద్దు, ఖాదీ ప్రచారం, మహిళాభ్యున్నతి, ఆర్థిక సమానత్వాన్ని సాధించడం మొదలైనవి ఉన్నాయి.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



## కేంద్రం కాదన్న 'పద్మా'లకు రాష్ట్ర గౌరవం దక్కేనా?



పల్లె వెలుగు

జాతీయ స్థాయి అత్యున్నత పౌర పురస్కారాలలో మరోసారి తెలంగాణకు అన్యాయం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ళుగా సిఫారసు చేస్తున్న వారికి కాకుండా వేరేవారికి పద్మ పురస్కారాలు కేటాయించారు. ఇది రాష్ట్రానికి అవమానమే. కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రం నిధుల విషయంలోనే కాదు పద్మ పురస్కారాలలో కూడా నిరంతరం అన్యాయానికి గురవుతోంది. ఎన్నో కోణాలలోంచి పరిశీలించి, రాష్ట్రానికి అత్యున్నత సేవ చేసిన వారి పేర్లను ముఖ్యమంత్రి ఆమోదంతో కేంద్రం పరిశీలనకు పంపిస్తారు. వారిలో కొంతమందికైనా పద్మ పురస్కారాలను ఇవ్వడం చాలా కాలంగా వస్తున్న సంప్రదాయం. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంది. ఈ పార్టీ జాతీయ స్థాయిలో బీజేపీతో ఢీ అంటే ఢీ అంటున్నది. కాబట్టి ఈ పోటీ వల్ల రాష్ట్ర ప్రభుత్వం పంపిన సిఫారసులను కేంద్రం పరిశీలనలోకి తీసుకోవడం లేదు. ముఖ్యంగా కేంద్రంలోని ప్రభుత్వం తమ పార్టీ భావజాలానికి చెందనివారి పేర్లను పక్కన పెట్టడం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. గతంలో బీఆర్ఎస్ పార్టీ తమ పదేళ్ళ పాలనలో పద్మ పురస్కారాలకు సిఫారసులను పంపలేదు. దీని ద్వారా నష్టపోయింది తెలంగాణలో వివిధ రంగాల్లో కృషి చేసిన వ్యక్తులే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తరువాత రెండుసార్లు పద్మ పురస్కారాలకు అభ్యర్థులను ఎంపిక చేసి వారి పేర్లను అధికారికంగా పంపారు. ఈ రెండుసార్లూ ఎంతో జాగ్రత్తగా పరిశీలించి ఆయా రంగాల్లో అత్యున్నత కృషి చేసిన వారి పేర్లను పంపారు. అందులో ఏ ఒక్కరినీ కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయలేదు. ఇది గమనించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో ఆగ్రహించారు. కేంద్రానికి లేఖ రాస్తానని, ఇలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని పలుమార్లు వేదికలపైన ప్రకటించారు. నిజానికి పురస్కారం వచ్చినా, వారెంత పేదరికంలో ఉన్నా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు. మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వమే గౌరవ సూచకంగా ఆర్థిక సహకారం అందించి, ఇంటి స్థలం ఇచ్చి సన్మానిస్తుంది. బీజేపీ తదితర పార్టీలకు అనుబంధించిన పద్మ అభ్యర్థులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించే పెద్ద మనసును ప్రదర్శించింది. ఇటీవల పద్మ పురస్కారాలకు ఎంపిక చేయనివారికి ప్రభుత్వం కోటి రూపాయలు ఇచ్చింది. 500 గజాల ఇంటి స్థలం ఇస్తామని ప్రకటించింది. ఇలా ప్రకటించడం సంతోషమే. కానీ ఎవరికి డబ్బులు అవసరమో వారికి ఇవ్వడం సముచితం. తెలంగాణ సంస్కృతికి, నాగరికతలకు, కళలకు చెందిన సుమారు ఐదువేల కళాఖండాలను సొంత డబ్బుతో సేకరించిన ఆచార్య జయధీర్ తిరుమలరావుకు కాంగ్రెస్ ఆర్థిక సహాయం అందించకపోగా ఆయన పెద్దగా ఆసక్తి చూపని పద్మ పురస్కారానికి పేరు సిఫారసు చేసి ఆయనకు అవమానాన్నే మిగిల్చారని ప్రజలు భావిస్తున్నారు. అంతేకాదు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రెండు పాత క్వార్టర్లలో నెలకొన్న ఆద్యకళా మ్యూజియంలో పని అర్ధాంతరంగా ఆగిపోయింది. పద్మ పురస్కారం వచ్చినా ఆయన సేకరించిన మ్యూజియానికి ఎలాంటి చేయూతా అందదు. కాబట్టి ఇలాంటి వారికి ప్రభుత్వం చేయూత అవసరం. ఆరేళ్ళుగా పెన్షన్ డబ్బులు తప్ప ముఖ్యంగా కేంద్రంలోని ప్రభుత్వం తమ పార్టీ భావజాలానికి చెందనివారి పేర్లను పక్కన పెట్టడం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. గతంలో బీఆర్ఎస్ పార్టీ తమ పదేళ్ళ పాలనలో పద్మ పురస్కారాలకు సిఫారసులను పంపలేదు. దీని ద్వారా నష్టపోయింది తెలంగాణలో వివిధ రంగాల్లో కృషి చేసిన వ్యక్తులే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తరువాత రెండుసార్లు పద్మ పురస్కారాలకు అభ్యర్థులను ఎంపిక చేసి వారి పేర్లను అధికారికంగా పంపారు. ఈ రెండుసార్లూ ఎంతో జాగ్రత్తగా పరిశీలించి ఆయా రంగాల్లో అత్యున్నత కృషి చేసిన వారి పేర్లను పంపారు. అందులో ఏ ఒక్కరినీ కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయలేదు. ఇది గమనించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో ఆగ్రహించారు. ఎలాంటి ఆర్థిక సహకారం లేకపోవడం వల్ల ఈ కళాఖండాల సంరక్షణ కేంద్రానికి లేఖ రాస్తానని, ఇలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని పలుమార్లు వేదికలపైన ప్రకటించారు. నిజానికి పురస్కారం వచ్చినా, వారెంత పేదరికంలో ఉన్నా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు. మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వమే గౌరవ సూచకంగా ఆర్థిక సహకారం అందించి, ఇంటి స్థలం ఇచ్చి సన్మానిస్తుంది. బీజేపీ తదితర పార్టీలకు అనుబంధించిన పద్మ అభ్యర్థులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించే పెద్ద మనసును ప్రదర్శించింది. ఇటీవల పద్మ పురస్కారాలకు ఎంపిక చేయనివారికి ప్రభుత్వం కోటి రూపాయలు ఇచ్చింది. 500 గజాల ఇంటి స్థలం ఇస్తామని ప్రకటించింది. ఇలా ప్రకటించడం సంతోషమే. కానీ ఎవరికి డబ్బులు అవసరమో వారికి ఇవ్వడం సముచితం. తెలంగాణ సంస్కృతికి, నాగరికతలకు, కళలకు చెందిన సుమారు ఐదువేల కళాఖండాలను సొంత డబ్బుతో సేకరించిన ఆచార్య జయధీర్ తిరుమలరావుకు కాంగ్రెస్ ఆర్థిక సహాయం అందించకపోగా ఆయన పెద్దగా ఆసక్తి చూపని పద్మ పురస్కారానికి పేరు సిఫారసు చేసి ఆయనకు అవమానాన్నే మిగిల్చారని ప్రజలు భావిస్తున్నారు. కూడా గగనమవుతున్నది. గద్దర్ ఫౌండేషన్‌కు ప్రకటించినట్లు ఆదిధ్వని ఫౌండేషన్‌కు కూడా ఆర్థిక సహకారాన్ని ప్రకటిస్తే అది తెలంగాణ కీర్తిని ఇది గమనించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో ఆగ్రహించారు. ఎలాంటి ఆర్థిక సహకారం లేకపోవడం వల్ల ఈ కళాఖండాల సంరక్షణ కేంద్రానికి లేఖ రాస్తానని, ఇలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని పలుమార్లు వేదికలపైన ప్రకటించారు. నిజానికి పురస్కారం వచ్చినా, వారెంత పేదరికంలో ఉన్నా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం అందించే పెద్ద మనసును ప్రదర్శించింది. ఇటీవల పద్మ పురస్కారాలకు ఎంపిక చేయనివారికి ప్రభుత్వం కోటి రూపాయలు ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఇనుమడింపజేస్తుంది. అంతర్జాతీయంగా కూడా మంచి గుర్తింపు వస్తుంది.

## శ్రీశైలంలో కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



-ఐదవ రోజు రావణ వాహనంపై దర్శనమిచ్చిన స్వామి అమ్మవారు

-గ్రామోత్సవంలో పాల్గొన్న దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు ఈవో శ్రీనివాసరావు ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు







పల్లె వెలుగు శ్రీశైలం

నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి ఐదవ రోజు భ్రమరాంబ సమేతుడైన మల్లికార్జునస్వామి రావణ వాహనం భక్తులకు దర్శనమిచ్చారు శ్రీశైలం ఆలయం విద్యుత్ దీపకాంతులతో మిరిమిట్లు గొలుపుతూ భక్తులను ఆకట్టుకుంది ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు అర్చకులు,వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో మయూర వాహనంలో ఆవహింపజేసి అర్చకస్వాములు వాహన పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులిచ్చారు అనంతరం శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను విద్యుత్ దీప కాంతుల నడుమ కన్నులపండువగా గ్రామోత్సవానికి తరలివేళ్ళగా రాజగోపురం గుండా రావణ వాహనం స్వామిఅమ్మవార్లను ఊరేగింపుగా బాజా బజంత్రీల నడుమ బ్యాండ్ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా శ్రీశైలం పురవీధుల్లో విహారించేందుకు రావణ వాహనంపై స్వామి అమ్మవార్లు విహారిస్తుండగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కనులారా దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవమూర్తుల ముందు కేరళ చండీ మేళం, కొమ్ము కోయ నృత్యం, కళాకారుల నృత్యాలు,కోలాటాలు, చెక్కభజనలు నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ వాహనసేవ పూజ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు దంపతులు, ట్రస్ట్ బోర్డు మెంబర్లు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి




పల్లె వెలుగు

కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, కార్మికులకు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్స్, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మెలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐ ఎఫ్ టి యు, ఐ ఎన్ టి యు సి , తెలంగాణ రైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాలు దాటినా కూడా కార్మికులు కనీస వేతనానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నెలకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల జీవనంలో మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా జాతీయ విత్తన బిల్లును తీసుకువచ్చి విత్తన రంగాన్ని బహుళజాతి కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా స్మార్ట్ మీటర్లు అమలు చేసి ముందస్తుగా బిల్లులు వసూలు చేయడం, ఉచిత విద్యుత్‌ను భవిష్యత్తులో నిలిపివేసే పరిస్థితులు తీసుకురావడం జరుగుతోందని విమర్శించారు. విద్యుత్ బిల్లులను పెంచి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం, బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ రంగాలను బహుళజాతి కంపెనీలకు అప్పగించడం అన్యాయమని తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు నిరంతరం పోరాటం కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. సార్వత్రిక సమ్మెకు పలు పార్టీలు మద్దతు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఎం సిపిఐ యు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాంబాబు అన్నారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ కెవి రాష్ట్ర నాయకులు వై, వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ నాయకులు ప్రభాకర్, పింఛనర్ల సంఘం జిల్లా కార్యదర్శి మన్నె యాదగిరి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాస్కరమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కవిత, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వల్లపు దాసు సాయికుమార్, మేకన బోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, జె నరసింహారావు, జంపాల స్వరాజ్యం, మేకన బోయిన సైదమ్మ, యాతాకుల వెంకన్న, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్,ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు,జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి,గ్రామ పంచాయతీ కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఎం సిపిఐ యు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాంబాబు అన్నారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ కెవి రాష్ట్ర నాయకులు వై, వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేష వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కర్స్ ఈ సందర్భంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాలు దాటినా కూడా కార్మికులు కనీస వేతనానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నెలకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల జీవనంలో మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా జాతీయ విత్తన బిల్లును తీసుకువచ్చి విత్తన రంగాన్ని బహుళజాతి కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. యూనియన్ నాయకులుపంచాయతీ కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఎం సిపిఐ యు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాంబాబు అన్నారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ కెవి రాష్ట్ర నాయకులు వై, వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేష వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గంగరాజు, కలకోట్ల మల్సూర్,మాతంగి నాగయ్య,నాగమ్మ,వెంకటేష్ ,హమాలీ మిల్ వర్కర్స్ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాలు దాటినా కూడా కార్మికులు కనీస వేతనానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నెలకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల జీవనంలో మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ రామకృష్ణ, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి,ప్రధాన సైదులు,జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి,గ్రామ పంచాయతీ కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఎం సిపిఐ యు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాంబాబు అన్నారు. కార్యదర్శి పిడమర్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com